# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,160 | పేజీలు -12 | బుధవారం - 08 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## ‘నీ పో, మోనే విజయన్!’ అంటూ

# కేరళం సీఎంకు రేవంత్ కౌంటర్

### సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ ఆరో స్థానంలో ఉంది

- ఇది అసంబద్ధ పోలిక అని పేర్కొంటూ, వాస్తవ గణాంకాలతో కూడిన ఆరు పేజీల సుదీర్ఘ లేఖ విడుదల
- విజయన్ తన ఆరోపణలకు వాడుకున్న గణాంకాలు 2023-24కి సంబంధించినవి
- కేరళంలో విజయన్ సర్కారు 120 నెలలుగా అధికారంలో ఉంది
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 28 నెలలే అయ్యింది
- 70 ఏళ్ల కేరళ ప్రస్థానాన్ని తమ 28 నెలల పాలనతో పోల్చడం విజయన్ వంటి సీనియర్ నేత స్థాయికి తగదు



హైదరాబాద్: సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ ఆరో స్థానంలో ఉందంటూ కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ ‘ఎక్స్’ వేదికగా చేసిన విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఇది అసంబద్ధ పోలిక అని పేర్కొంటూ, వాస్తవ గణాంకాలతో కూడిన ఆరు పేజీల సుదీర్ఘ లేఖను విడుదల చేశారు. విజయన్ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ, మలయాళంలోనే చురక అంటించారు. విజయన్ తన ఆరోపణలకు వాడుకున్న గణాంకాలు 2023-24కి సంబంధించినవని, అవి తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చివరి దశలోనివని రేవంత్ గుర్తుచేశారు. కేరళంలో విజయన్ సర్కారు 120 నెలలుగా అధికారంలో ఉందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 28 నెలలే అయ్యిందని పేర్కొన్నారు. 70 ఏళ్ల కేరళ మిగతా..2లో




## తెలంగాణ కూతురుగా

# చెబుతున్నా..!

- కేరళ ప్రజలకు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి
- ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించవద్దు
- ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళ ప్రజలకు విజ్ఞప్తి
- సగం గ్యారెంటీ ‘ఉచిత బస్సు’ను మాత్రమే అమలు చేశారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో కేరళ ప్రజలను మోసగిస్తున్నారు

## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్..

- తమకు అరెస్టులు కొత్త కాదని వ్యాఖ్య!
- కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన ‘పిరికిపంద చర్యలు‘
- పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా?
- “అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు
- తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం



హైదరాబాద్: పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన ‘పిరికిపంద చర్యలు‘గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను మిగతా..2లో




## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ

# సింగిల్ డిజిట్‌కు పరిమితం

- మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారు
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదు
- హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదు

## 55 ఏళ్ల క్రితం ఏం జరిగిందో

# ఆ దేశం గుర్తుంచుకోవాలి

- కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్
- పొరుగు దేశాలు భారత్‌పై దుస్సాహసానికి పాల్పడవద్దు
- పాకిస్థాన్ రక్షణ మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సింది
- 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయిన విషయం గుర్తుంచుకోవాలి



ఢిల్లీ: కోల్‌కతాను, పశ్చిమ బెంగాల్‌ను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పొరుగు దేశాలు భారత్‌పై దుస్సాహసానికి పాల్పడవద్దని కొన్ని రోజుల క్రితం ఆయన హెచ్చరించారు. దీనితో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే మిగతా..2లో

## హర్మూజ్ వద్ద ఇరాన్ అనుమతి నిరాకరణ..

# ప్రపంచవ్యాప్తంగా ఎల్‌ఎన్జీ ఇబ్బందులు




- ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం ప్రారంభమై 39 రోజులవుతోంది
- యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలను ఇరాన్ అనుమతించడం లేదు
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ క్షణం ఎటువైపు వెళుతాయో అర్థంకాని పరిస్థితి నెలకొంది




## సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం...

- ఆమోదం పొందిన ప్రాజెక్టుల జాబితా!
- క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కడప, అనంతపురం జిల్లాల్లో రూ.1,391 కోట్ల పెట్టుబడితో 190 ఉద్యోగాలు.
- క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్:




## ఇది భారత్ గర్వించదగిన క్షణం: సీఎం చంద్రబాబు

- దేశ పౌర అణు ప్రస్థానానికి ఇదొక గొప్ప ప్రోత్సాహం
- చరిత్రాత్మక విజయం సాధించిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు చంద్రబాబు అభినందనలు
- “భారత అణు కార్యక్రమం రెండో దశలో ఇది ఒక కీలక ముందడుగు
- ఈ పరిణామం దేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు మార్గాన్ని బలోపేతం చేస్తుంది
- ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ అణు రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం

## కేరళ ఆలయాలకు అనంత్ అంబానీ

# రూ.18 కోట్ల భారీ విరాళం




- రాజరాజేశ్వరం ఆలయానికి రూ.3 కోట్లు, గురువాయూర్ ఆలయానికి రూ.3 కోట్లు విరాళం
- 200 ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న పురాతన తూర్పు గోపురం పునరుద్ధరణ పనుల కోసం మరో రూ.12 కోట్లు
- పవిత్ర వారసత్వాన్ని భవిష్యత్ తరాల కోసం కాపాడటం మనందరి బాధ్యత“




## అమరావతికి రాష్ట్రపతి ఆమోదం ..

### గెజిట్‌పై మంత్రి నారా లోకేశ్ భావోద్వేగ పోస్టు

- ఆంధ్రప్రదేశ్ రాజధానిపై నెలకొన్న అనిశ్చితికి తెరపడింది
- రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సోమవారం రాత్రి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ
- చట్టబద్ధంగా ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి
- ‘ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇది చారిత్రాత్మక రోజు
- రాష్ట్రపతి ఆమోదంతో రాజధాని కల అధికారికంగా సాకారమైంది

## స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా


# రాష్ట్రాన్ని నడిపిద్దాం

### ఏప్రిల్ 6వ తేదీ ఏపీ చరిత్రలో సువర్ణాధ్యాయం..

- ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్ద కాలపు నిరీక్షణకు తెరపడింది
- ఈ విజయం తమ భూములను త్యాగం చేసిన రైతులకు, పట్టుదలతో పోరాడిన ప్రజలకు చెందుతుంది
- అందరం కలిసి ప్రజల రాజధాని అమరావతిని నిర్మించుకుందాం
- అమరావతి నిర్మాణ పనుల్లో మరింత వేగం పుంజుకోనుంది



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారికంగా ఆమోదం తెలపడంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ భావోద్వేగంతో కూడిన హర్షాన్ని వ్యక్తం చేశారు. ఏప్రిల్ 6వ తేదీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. మిగతా..2లో




## ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం

- తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ... శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటలే!
- ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు
- ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 7 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం

## దేశం కోసం నేను, నా ప్రజలు ప్రాణత్యాగానికి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు




- ఏదేమైనా పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదు
- ఇరాన్ కోసమే నిలబడ్డాను, ఇక ముందు కూడా నిలబడతా
- డెడ్‌లైన్ పొడిగింపు ఉండదని, ఇరాన్‌ను తమ బలగాలు ఒక్క రాత్రికే తుడిచి పెట్టేయగలవు

## దేశం కోసం నేను, నా ప్రజలు ప్రాణత్యాగానికి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు

ఇరాన్ : ఇరాన్ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆ దేశ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. దేశానికి చెందిన 14 మిలియన్లకు పైగా ఇరాన్ ప్రజలతో పాటు తాను దేశం కోసం ప్రాణాలను త్యాగం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాల్పుల విరమణకు పలు దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదేమైనా పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని అన్నారు. ఇరాన్ కోసమే నిలబడ్డాను, ఇక ముందు కూడా నిలబడతానని పేర్కొన్నారు. ఇరాన్ హార్ముజ్ జలసంధిని తెరవకపోతే ఆ దేశంలోని అనేక స్థావరాలను, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈసారి డెడ్‌లైన్ పొడిగింపు ఉండదని, ఇరాన్‌ను తమ బలగాలు ఒక్క రాత్రికే తుడిచి పెట్టేయగలవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు ధీటుగా స్పందించారు. అమెరికా తాత్కాలిక ఒప్పందాలకు అంగీకరించబోమని, తమ శాశ్వత డిమాండ్లు అంగీకరించాలని చెబుతోంది. తాను, తమ దేశ ప్రజలు ప్రాణత్యాగాలకు కూడా సిద్ధమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించడం చూస్తుంటే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కేరళ ఆలయాలకు అనంత్ అంబానీ రూ.18 కోట్ల భారీ విరాళం

ఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ కేరళలోని ప్రఖ్యాత ఆలయాల అభివృద్ధి, ఏనుగుల సంరక్షణ కోసం భారీ విరాళం ప్రకటించారు. మొత్తం రూ.18 కోట్లు అందించనున్నట్లు తెలిపారు. ఆయన ప్రసిద్ధ రాజరాజేశ్వరం, గురువాయూర్ ఆలయాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా రాజరాజేశ్వరం ఆలయానికి రూ.3 కోట్లు, గురువాయూర్ ఆలయానికి రూ.3 కోట్లు విరాళంగా అందజేశారు. దీనికి అదనంగా, రాజరాజేశ్వరం ఆలయంలో 200 ఏళ్లనాటి శిథిలావస్థలో ఉన్న పురాతన తూర్పు గోపురం పునరుద్ధరణ పనుల కోసం మరో రూ.12 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాజరాజేశ్వరం ఆలయంలో అనంత్ అంబానీ ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయ ఆచారాలు పాటించారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన రూ.3 కోట్ల చెక్కును టీటీకే దేవస్వం అధ్యక్షుడు టీపీ వినోద్ కుమార్, ఈఓ కేపీ వినయన్ వంటి అధికారులకు అందించారు. అనంతరం గురువాయూర్ ఆలయంలోనూ ప్రార్థనలు చేసి రూ.3 కోట్లు విరాళమిచ్చారు. అంతేకాదు, గురువాయూర్ ఆలయంలోని ఏనుగుల సంక్షేమానికి కూడా అనంత్ ప్రాధాన్యత ఇచ్చారు. తన వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమం 'వంతారా' ద్వారా ఏనుగుల కోసం ఆధునిక ఆసుపత్రి, గొలుసులు లేని ఆశ్రయాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఏనుగుల జీవన పరిస్థితులను మెరుగుపరచి, వాటికి శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షణ అందించడమే తమ లక్ష్యమని వివరించారు. "భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదు. అవి విశ్వాసం, సమాజం, కరుణ, ప్రకృతితో మనకున్న సంబంధాన్ని పోషించే జీవన సంస్థలు. ఈ పవిత్ర వారసత్వాన్ని భవిష్యత్ తరాల కోసం కాపాడటం మనందరి బాధ్యత" అని ఈ సందర్భంగా అనంత్ అంబానీ అన్నారు. తమ సేవల ద్వారా భక్తుల అనుభవాన్ని మెరుగుపరచడంతో పాటు, జంతువులకు గౌరవంతో కూడిన సంరక్షణ అందించాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## హర్మ్యూజ్ వద్ద ఇరాన్ అనుమతి నిరాకరణ.. ప్రపంచవ్యాప్తంగా ఎల్ఎన్జీ ఇబ్బందులు

ఢిల్లీ: ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం ప్రారంభమై 39 రోజులవుతోంది. యుద్ధం నేపథ్యంలో హర్మ్యూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలను ఇరాన్ అనుమతించడం లేదు. ఆ దేశం అనుమతితో కొన్ని చమురు, గ్యాస్ కంటైనర్లు మాత్రం ఈ జలసంధి మీదుగా ప్రయాణిస్తున్నాయి. హర్మ్యూజ్ మీదుగా ఇరాన్ అనుమతి నిరాకరించడంతో గల్ఫ్ జలాల్లో సరుకు రవాణా నౌకలు పెద్ద మొత్తంలో ఉన్నట్లు షిప్ ట్రాకింగ్ డేటా వెల్లడిస్తోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ క్షణం ఎటువైపు వెళుతాయో అర్థంకాని పరిస్థితి నెలకొంది. శాశ్వత శాంతి కోసం ఇరాన్ డిమాండ్ చేస్తుండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరు అందుకు భిన్నంగా ఉంది. దీంతో యుద్ధం ఇప్పుడప్పుడే ముగిసే పరిస్థితులు కనిపించడం లేదు. ఇది అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభానికి కారణమవుతోంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి హర్మ్యూజ్ మీదుగా ఇరాన్ ఒక్క ఎల్ఎన్జీ ట్యాంకర్‌కు కూడా క్లియరెన్స్ ఇవ్వలేదు. ఇటీవల ఖతార్ నుంచి వచ్చిన రెండు ట్యాంకర్లను కూడా ఇరాన్ అనుమతించలేదు. దీంతో అవి వెనక్కి మళ్ళినట్లు తెలుస్తోంది. జలసంధి వద్ద ఇరాన్ అనుమతి నిరాకరించడంతో ప్రపంచవ్యాప్తంగా ఎల్ఎన్జీకి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

## ఇది భారత్ గర్వించదగిన క్షణం: సీఎం చంద్రబాబు

అమరావతి: కల్పక్కంలో స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ అణు రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ క్షణమని, దేశ పౌర అణు ప్రస్థానానికి ఇదొక గొప్ప ప్రోత్సాహమని ఆయన అన్నారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ, "భారత అణు కార్యక్రమం రెండో దశలో ఇది ఒక కీలక ముందడుగు. ఈ విజయంతో మన దేశంలో ఉన్న విస్తారమైన థోరియం నిల్వలను మూడో దశలో వినియోగించుకోవడానికి మరింత చేరువయ్యాం" అని వివరించారు. ఈ పరిణామం దేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు మార్గాన్ని బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇంధన భద్రత దిశగా దేశం బలమైన అడుగులు వేస్తోందని చంద్రబాబు ప్రశంసించారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించడంలో ఇటువంటి విజయాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ కూతురుగా చెబుతున్నా..!

హైదరాబాద్: ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించవద్దని, పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. "జై తెలంగాణ, జై కేరళ" అంటూ ప్రారంభించారు. "తెలంగాణ కూతురిగా కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ వీడియోను విడుదల చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని, ఇచ్చిన హామీలు అమలు చేశామని నమ్మించే ప్రయత్నం చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో వారు ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, కానీ కేవలం సగం గ్యారెంటీ 'ఉచిత బస్సు'ను మాత్రమే అమలు చేశారని పేర్కొన్నారు. తాను తెలంగాణ బిడ్డనని, త్వరలో రాజకీయ పార్టీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో కేరళ ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. ఆడపడుచులకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, రైతులకు బోనస్, పెన్షన్ పెంపు వంటి హామీలు ఇచ్చి కూడా వాటిని అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారిందని ఆరోపించారు. అవినీతి ద్వారా తెలంగాణ నుంచి వచ్చిన సొమ్మును కాంగ్రెస్ కేరళలో ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎల్డీఎఫ్‌కు ఓటు వేయాలని కోరారు.

## ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం

తిరుపతి: తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, సోమవారం (ఏప్రిల్ 6) శ్రీ వేంకటేశ్వర స్వామిని మొత్తం 77,294 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 26,796 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 7 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. రద్దీ తగ్గడంతో సామాన్య భక్తులకు దర్శనం వేగంగా జరుగుతోంది.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం

హైదరాబాద్: ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులను కలవడానికి బయలుదేరడంతో పోలీసులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. శంషాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆ తర్వాత వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని, తాను మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని వ్యాఖ్యానించారు. గత రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సింగిల్ డిపాజిట్‌కు పరిమితమవుతుందని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదని, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించరాదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తమను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే అరెస్టు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణలో రామరాజ్యం లాంటి కేసీఆర్ రాజ్యం వస్తుందని అన్నారు.

# రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ, రూ.39,436.84 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 16వ ఎస్ఐపీబీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, కె. అచ్చెన్నాయుడు, పి. నారాయణ, కందుల దుర్గేశ్, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రూ.39,436 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో ఈ కొత్త పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా, అమరావతి క్వాంటం వ్యాలీలో మూడు ప్రతిష్ఠాత్మక సంస్థల ఏర్పాటుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. ఈ నిర్ణయంతో రాజధాని ప్రాంతంలోనూ పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, వాటి ద్వారా లభించే ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో పొందుపరచడం ద్వారా ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

సౌర విద్యుత్ హబ్‌గా రాయలసీమ

పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా, రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని 'సోలార్ హబ్'గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 325 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు వివరించగా, ఈ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రాష్ట్ర, జాతీయ గ్రిడ్‌లకు అనుసంధానించాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా శక్తిమంతమైన ట్రాన్స్‌మిషన్ లైన్లను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి

ఎలక్ట్రానిక్స్ రంగంలో, ముఖ్యంగా కన్స్యూమర్ ఉత్పత్తుల తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలక కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపురం వంటి ప్రాంతాలలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలని ఆదేశించారు. దీనితో పాటు, రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఏపీని జీసీసీలకు కేంద్రంగా మార్చాలని సూచించారు. ఇది రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.

వ్యవసాయ వ్యర్థాల సద్వినియోగం

వ్యవసాయాధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా రంగాల్లో వెలువడుతున్న వ్యర్థాలను సంపదగా మార్చే ప్రాజెక్టులను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పర్యావరణానికి హాని కలగకుండా, కాలుష్య రహితంగా ఇథనాల్ వంటి ఉప ఉత్పత్తులను తయారు చేసే యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ అంశంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇది రైతులకు అదనపు ఆదాయం కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది.

పారిశ్రామిక భద్రతకు పెద్దపీట

రాష్ట్రంలో ఏర్పాటు కానున్న పరిశ్రమల్లో ఆధునిక, అత్యున్నత భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చి చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎదుర్కొనేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టుల కోసం విపత్తు నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (రూట్రా) సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇటీవల బాణాసంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాలను ప్రస్తావిస్తూ, భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడరాదని స్పష్టం చేశారు.

ప్రాజెక్టుల వేగవంతం.. పెట్టుబడుల సమీక్ష

ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, నిర్దేశిత గడువులోగా కార్యరూపం దాల్చాలని సీఎం చంద్రబాబు గట్టిగా ఆదేశించారు. ప్రాజెక్టుల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసే బాధ్యతను సంబంధిత శాఖలు తీసుకోవాలన్నారు. భారీ ప్రాజెక్టుల పురోగతిని ప్రతి ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిస్తామని స్పష్టం చేశారు. గత 22 నెలల్లో ఎస్ఐపీబీ ద్వారా రూ.9.36 లక్షల కోట్ల విలువైన 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, వీటి ద్వారా 9.60 లక్షల ఉద్యోగాలు రానున్నాయని అధికారులు తెలిపారు. విశాఖ భాగస్వామ్య సదస్సు ఒప్పందాలను కూడా కలుపుకుంటే రాష్ట్రానికి మొత్తం రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం...

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన 16వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (రాఖ్యాదీ) సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పలు రంగాల్లో మొత్తం రూ.39,436.84 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పి. నారాయణ, కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

విద్యుత్ రంగం (8 ప్రాజెక్టులు): మొత్తం పెట్టుబడి రూ.12,552 కోట్లు, ఉద్యోగాలు 69,070. 1. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కడప, అనంతపురం జిల్లాల్లో రూ.1,391 కోట్ల పెట్టుబడితో 190 ఉద్యోగాలు. 2. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కడప జిల్లాలో రూ.1,391 కోట్ల పెట్టుబడితో 190 ఉద్యోగాలు. 3. ఎస్సార్ రెన్యువబుల్స్ సోలార్ టు లిమిటెడ్: కర్నూలు జిల్లాలో రూ.1,327 కోట్ల పెట్టుబడితో 1,035 ఉద్యోగాలు. 4. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో రూ.2,714 కోట్ల పెట్టుబడితో 1,240 ఉద్యోగాలు. 5. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో రూ.1,714 కోట్ల పెట్టుబడితో 220 ఉద్యోగాలు. 6. పేస్ డిజిటెక్ ప్రైవేట్ లిమిటెడ్: కడప జిల్లాలో రూ.745 కోట్ల పెట్టుబడితో 345 ఉద్యోగాలు. 7. ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్: పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఏలూరు, విజయనగరం జిల్లాల్లో రూ.3,200 కోట్ల పెట్టుబడితో 65,000 ఉద్యోగాలు. 8. హెచ్‌హెచ్‌పీ ఎయిట్ ప్రైవేట్ లిమిటెడ్: తిరుపతి జిల్లాలో రూ.70 కోట్ల పెట్టుబడితో 850 ఉద్యోగాలు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ (11 ప్రాజెక్టులు): మొత్తం పెట్టుబడి రూ.18,210.36 కోట్లు, ఉద్యోగాలు 36,411. 9. ఇన్ఫోసిస్ లిమిటెడ్: విశాఖ యండాడలో రూ.750 కోట్లతో 7,000 ఉద్యోగాలు. 10. క్రెడెన్స్ రియాలిటీ: విశాఖ తాళ్లవలసలో రూ.386.88 కోట్లతో 6,500 ఉద్యోగాలు. 11. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్: విశాఖ కాపులుప్పాడలో రూ.425 కోట్లతో 2,500 ఉద్యోగాలు. 12. శ్రీటెక్ డేటా లిమిటెడ్: విశాఖ కాపులుప్పాడలో రూ.1,800 కోట్ల పెట్టుబడి. 13. పీజీ టెక్నోప్లాస్ట్: తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1,305 కోట్లతో 2,910 ఉద్యోగాలు. 14. ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్: చిత్తూరు జిల్లా కుప్పంలో రూ.2,550 కోట్లతో 400 ఉద్యోగాలు. 15. ఐస్ప్రౌట్ బిజినెస్ సెంటర్: విశాఖపట్నంలో రూ.626.90 కోట్లతో 12,500 ఉద్యోగాలు. 16. ఆర్‌ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్: శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.10,239.78 కోట్లతో 3,017 ఉద్యోగాలు. 17. సీ డాక్: అమరావతి క్వాంటం వ్యాలీలో రూ.17 కోట్లతో 12 ఉద్యోగాలు. 18. పీక్యూ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్: అమరావతి క్వాంటం వ్యాలీలో రూ.1.8 కోట్లతో 20 ఉద్యోగాలు. 19. క్వాంటం ఏఐ గ్లోబల్: అమరావతి క్వాంటం వ్యాలీలో రూ.108 కోట్లతో 1,552 ఉద్యోగాలు. పర్యాటక రంగం (2 ప్రాజెక్టులు): పెట్టుబడి రూ.200.15 కోట్లు, ఉద్యోగాలు 270. 20. సన్ రే గ్రీన్ స్పేస్: విజయనగరంలో రూ.117.66 కోట్లతో 150 ఉద్యోగాలు. 21. రవిప్రియ హాస్పిటాలిటీస్: ఒంగోలులో రూ.82.49 కోట్లతో 120 ఉద్యోగాలు. ఫుడ్ ప్రాసెసింగ్ (2 ప్రాజెక్టులు): పెట్టుబడి రూ.1,222.73 కోట్లు, ఉద్యోగాలు 550. 22. ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్: తిరుపతిలో రూ.233.73 కోట్లతో 100 ఉద్యోగాలు. 23. రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్: చిత్తూరులో రూ.989 కోట్లతో 450 ఉద్యోగాలు. పరిశ్రమలు, వాణిజ్యం (8 ప్రాజెక్టులు): పెట్టుబడి రూ.7,251.6 కోట్లు, ఉద్యోగాలు 4,977. 24. మెట్రో డెకరేటివ్ లిమిటెడ్: నాయుడుపేటలో రూ.1,032 కోట్లతో 400 ఉద్యోగాలు. 25. ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా: విశాఖలో రూ.1,400 కోట్లతో 250 ఉద్యోగాలు. 26. శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ: నెల్లూరులో రూ.3,678 కోట్లతో 3,200 ఉద్యోగాలు. 27. బాల్ బెవరేజెస్ ప్యాకేజింగ్: శ్రీసిటీలో రూ.633 కోట్లతో 117 ఉద్యోగాలు. 28. సాన్సో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్: ఏలూరులో రూ.80 కోట్లతో 210 ఉద్యోగాలు. 29. ఆర్‌ఎస్‌బీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్: శ్రీసిటీలో రూ.143.99 కోట్లతో 350 ఉద్యోగాలు. 30. వెంకటేశ్వర పేపర్ ప్రోడక్ట్స్: కృష్ణా జిల్లాలో రూ.63.61 కోట్లతో 100 ఉద్యోగాలు. 31. అనాడ్రోన్ సిస్టమ్స్: నెల్లూరులో రూ.221 కోట్లతో 350 ఉద్యోగాలు.

## అమరావతికి రాష్ట్రపతి ఆమోదం .. గెజిట్‌పై మంత్రి నారా లోకేశ్ భావోద్వేగ పోస్టు

మరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిపై నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. ఏపీ ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) చట్టం-2026కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 6న ఆమోదముద్ర వేశారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సోమవారం రాత్రి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అమరావతి చట్టబద్ధంగా ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా మారింది. అమరావతిని రాజధానిగా గుర్తించాలని మార్చి 28న ఏపీ అసెంబ్లీ చేసిన తీర్మానం మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 1న లోక్‌సభ, ఏప్రిల్ 2న రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించాయి. ఈ సవరణతో 2014 పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)లో మార్పులు చేసి "కొత్త రాజధాని ఉంటుంది" అనే పదం స్థానంలో "అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది" అని చేర్చారు. ఈ పరిణామంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇది చారిత్రాత్మక రోజు. రాష్ట్రపతి ఆమోదంతో రాజధాని కల అధికారికంగా సాకారమైంది. రాష్ట్ర భవిష్యత్తు కోసం మద్దతుగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీకి, బిల్లుకు మద్దతిచ్చిన ఎంపీలకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి మార్గం సుగమం చేసిన అమరావతి రైతుల ఓర్పు, త్యాగాలకు ప్రత్యేక వందనాలు' అని ఆయన ట్వీట్ చేశారు. ఈ నిర్ణయంతో రాజధాని మార్పుపై భవిష్యత్తులో ఎలాంటి సవరణ చేయాలన్నా అది పార్లమెంటు పరిధిలోనే ఉంటుంది.

## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్..

పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## 'నీ పో, మోనే విజయన్!' అంటూ కేరళం సీఎంకు రేవంత్ కౌంటర్

మొదటి పేజి తరువాయి

70 ఏళ్ల కేరళ ప్రస్థానాన్ని తమ 28 నెలల పాలనతో పోల్చడం విజయన్ వంటి సీనియర్ నేత స్థాయికి తగదని హితవు పలికారు. గత 60 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాల కృషి, గల్ఫ్ దేశాల నుంచి వస్తున్న విదేశీ మారకద్రవ్యం వల్లే కేరళంలో పేదరికం తగ్గిందని, ఆ ఘనత కేవలం ఎల్డీఎఫ్ ప్రభుత్వానిది కాదని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లే కాగా, అందులో 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన, కేంద్రంలో బీజేపీ సృష్టించిన ఆర్థిక విధ్వంసం వల్లే రాష్ట్రంలో పేదరికం 5.88 శాతంగా నమోదైందని వివరించారు. తాను ఏప్రిల్ 7న తిరువనంతపురం వచ్చి, తమ ప్రభుత్వ 28 నెలల విజయాలను వ్యక్తిగతంగా వివరిస్తానని రేవంత్ తెలిపారు. కేరళం ఎదుర్కొంటున్న మేధోవలసలు, పారిశ్రామిక స్తబ్దత వంటి సమస్యలను రేవంత్ ప్రస్తావించారు. "కేరళం ప్రజలు నాకు నేర్పిన మాటను ఇప్పుడు పూర్తి ఆప్యాయతతో మీకు చెబుతున్నాను.. నీ పో, మోనే విజయన్! (వెళ్లు అబ్బాయ్ విజయన్!)" అంటూ రేవంత్ తన లేఖను ముగించారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా రాష్ట్రాన్ని నడిపిద్దాం

మొదటి పేజి తరువాయి

పార్లమెంటులో బిల్లు ఆమోదం పొంది, భారత ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత, గౌరవ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్ద కాలపు నిరీక్షణకు తెరపడిందని పవన్ కల్యాణ్ అన్నారు. ఇకపై ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో ఎలాంటి సందిగ్ధత లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక నిర్ణయం సాధ్యమవడానికి సహకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తమ భూములను త్యాగం చేసిన రైతులకు, పట్టుదలతో పోరాడిన ప్రజలకు చెందుతుందని కొనియాడారు. రాష్ట్ర విభజన జరిగిన 12 ఏళ్ల తర్వాత అధికారికంగా రాజధాని గుర్తింపు లభించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. గతంలో ఎదురైన అడ్డంకులు, అనిశ్చితిని విస్మరించి, అందరం కలిసి ప్రజల రాజధాని అమరావతిని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. భావి తరాల కోసం బలమైన పునాది వేసి, 'స్వర్ణాంధ్ర 2047' విజన్ దిశగా రాష్ట్రాన్ని నడిపిద్దామని అన్నారు. ఈ అధికారిక ప్రకటనతో అమరావతి నిర్మాణ పనుల్లో మరింత వేగం పుంజుకోనుందని, ఏపీ రాజకీయాల్లో ఇదొక కీలక మలుపు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 55 ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఆ దేశం గుర్తుంచుకోవాలి

మొదటి పేజి తరువాయి

కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బెంగాల్‌లో ఒక మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ, పాకిస్థాన్ రక్షణ మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. 55 ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఆ దేశం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. నాడు బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ సమయంలో పాకిస్థాన్ ఎన్నో పర్యావసనాలు ఎదుర్కొందని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచే ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు. బెంగాల్ లేదా కోల్‌కతాపై కన్నేస్తే పాకిస్థాన్ ఇంకెన్ని ముక్కలవుతుందోనని హెచ్చరించారు.

## రేవంత్‌తో చర్చకు దిగే ఉద్దేశం లేదు: పినరయి విజయన్ మీ హయాంలో ఏం చేశారో చూపించండి: రేవంత్‌రెడ్డి



తిరువనంతపురం: తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు. నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు.

మీ హయాంలో ఏం చేశారో చూపించండి: రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. " మీ అసహనపూరిత వ్యాఖ్యలకు నేను అదే రీతిలో స్పందించను. మీరు నా రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఒక అతిథికి చేయాల్సిన అన్ని మర్యాదలు చేస్తానని మాట ఇస్తున్నా. ప్రస్తుత తెలంగాణ పరిస్థితికి మీరు నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24ని ప్రామాణికంగా చూపిస్తున్నారు. ఆ సూచీ డిసెంబర్ 2023తో ముగిసిన బీఆర్ఎస్ పదేళ్ల దుష్పరిపాలనను ప్రతిబింబిస్తుంది. మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేరళ ప్రజలకు మీ హయాంలో ఏం జరిగిందో చూపించండి" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## జీళ్ళ చెరువు లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

జీళ్ళచెరువులో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న

కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి ప్రారంభించారు..



కూసుమంచి:లోకల్ గైడ్ :ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుందని పేర్కొన్నారు...ఈ కొనుగోలు కేంద్రం ద్వారా జీళ్ళచెరువు మరియు పరిసర ప్రాంతాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ఇది ఒక కీలక అడుగని అన్నారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . స్థానిక సర్పంచ్ ఐత గాని వెంకటరమణ--నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, గుడి చైర్మన్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీసుద్దీన్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు మంకెన వాసు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొక్కఉపేందర్, సైదా నాయక్ మరియు సర్పంచులు మల్లెల స్వాతి--ఉపేందర్ వెంకటేష్ నాయక్, బాణోత్ నాగేశ్వరరావు,బొంగానాయక్, బదావత్ నరేష్, బాణోతు రవి, జర్పుల శ్రీను నాయక్, నీలకంఠం,కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి,జొన్నలగడ్డ రవి కుమార్, జూకురి గోపాలరావు, , మాదాసు ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, బాణోతు రవి, కూసుమంచి మండల,ఎమ్మార్వో మార్కెట్ ,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు...

## ఇంద్రమ్మ చీరల పంపిణీ ---మేయర్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ హాజరై అర్హులైన మహిళలకు ఇంద్రమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, ఇంద్రమ్మ చీరల పంపిణీ కూడా అందులో భాగమేనని తెలిపారు. ప్రతి అర్హ మహిళకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట ఉమారాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, తోట వీరభద్రం, నున్న సత్యనారాయణ, పళ్ళ ప్రమీల, నల్లపు శ్రీనివాస్, సైదులు, పిడుగు మల్లికార్జున్, ఉపేందర్ బొల్లెపల్లి సత్యనారాయణ ఆర్పీలు ఉష సోనీ, సుశీల, వహీద. తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం

-డాక్టర్ శ్రీధర్ రెడ్డి, రామస్వామి యాదవ్





డాక్టర్ శ్రీధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తారానగర్ వీకర్ సెక్షన్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చందానగర్‌లోని స్మిత దంత వైద్యశాల సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, టూత్‌పేస్టులు, బ్రష్‌లు పంపిణీ చేశారు. రోజుకు రెండు సార్లు బ్రష్ చేయడం, భోజనం అనంతరం నోటిని శుభ్రం చేసుకోవడం, దంత సమస్యలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ఎంతో అవసరమని ఆయన సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన, పరిశుభ్రత, పౌష్టికాహారం, నిత్య వ్యాయామం, ధ్యానం వంటి అలవాట్లు పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పేర్కొన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశాన్ని అందరికీ చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, అధ్యాపకులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.,

## తెలంగాణలో బీసీ నాయకత్వానికి బలమైన స్వరం

-సుధగాని హరిశంకర్ గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపి..పటేల్ కృష్ణ




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పి) వర్కింగ్ ప్రెసిడెంట్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి, ప్రముఖ న్యాయవాది సుధగాని హరిశంకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, సామాజిక వర్గాల నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సేవా దృక్పథం, బీసీ సమాజ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. హరిశంకర్ గౌడ్ న్యాయవాదిగా తన వృత్తి జీవితంలో న్యాయం కోసం పోరాడుతూ, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా బీసీ వర్గాల హక్కుల సాధనలో ఆయన చూపుతున్న పట్టుదల, రాజకీయ దిశగా ఆయన అడుగులు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. తెలంగాణలో బీసీ రాజ్యాధికారాన్ని సాధించాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి పార్టీకి బలమైన పునాది వేస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ.. రాబోయే రోజులలో తెలంగాణలో బీసీ రాజ్యం స్థాపనలో హరి హరిశంకర్ గౌడ్ పాత్ర కీలకమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన రాష్ట్ర మంత్రిగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించగా, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆయన సేవా భావాన్ని ప్రతిబింబించిందని పాల్గొన్న వారు అన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారు, "సుధగాని హరిశంకర్ గౌడ్ కలకాలం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని, తెలంగాణలో బీసీ వర్గాల అభ్యున్నతికి ఆయన మరిన్ని విజయాలు సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని ఆకాంక్షించారు.

## బేతాళ స్వామి జాతరలో పూర్వ విద్యార్థుల అంబలి, అన్నదానం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తాము చదువుకున్న స్వగ్రామానికి, జాతరకు వచ్చే భక్తులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కల్పించేందుకు అంబలి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు 1996-97 ఎస్-ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తెలిపారు. మెదక్ జిల్లా అల్లదుర్గం మండల కేంద్రంలో ఉన్న ప్రాచీన మహిమ గల బేతాళ స్వామి జాతర ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, జహీరాబాద్, బీదర్ తదితర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ప్రత్యేకంగా ఇక్కడ జరిగే ఎడ్ల బండ్ల ప్రదర్శనలు విశేష ప్రాచుర్యం పొందాయి. జాతరకు వచ్చే భక్తులకు తమ వంతు సహాయంగా పూర్వ విద్యార్థులు అంబలి, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## పసునూరి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి.

పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన

గుత్తా సుఖేందర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7 .(లోకల్ గైడ్)పసునూరి జయ శంకర్ కుమారుడు పసునూరి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించడంతో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి , తెలంగాణ విజయ డేరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లు వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అకాల మరణం పొందిన పసునూరి శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు గుత్తా సుఖేందర్, గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు రాచకొండ గిరి, యామ దయాకర్, హరి కృష్ణ, హన్ను తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిద్దిపేట జిల్లా ఆరోగ్య కేంద్రాలకు రాష్ట్రస్థాయి అవార్డులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 7:ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆరోగ్య శాఖకు గౌరవం దక్కింది. జిల్లాలోని ఇందుప్రియల్, రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి, రాయపోలు మండలంలోని లింగారెడ్డిపల్లి, బెజ్జంకి మండలంలోని బెజ్జంకి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లకు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ అవార్డులు లభించాయి.ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించినందుకు గాను ఈ అవార్డులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ అవార్డులు అందుకున్న వైద్యాధికారులు, ఎమ్‌ఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎమ్‌లకు అభినందనలు తెలిపారు.ఇతర ఆరోగ్య కేంద్రాలు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.



## ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఆసుపత్రిలో మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచాలి

ఖమ్మం వెంకటేశ్వర్ నగర్ అర్బన్ పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ -07:లోకల్ గైడ్ :ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, స్థానిక వెంకటేశ్వర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్, మెడికల్ వార్డ్, టాయిలెట్లు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి రిజిస్టర్లన్నింటినీ స్వయంగా పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని పరీక్షల రిపోర్ట్ లను వీలైనంత త్వరగా రోగులకు అందించాలని ఆదేశించారు.రోగులకు సమయానికి సరైన చికిత్స అందించడంతో పాటు అవసరమైన అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.జిల్లాలోని ప్రతి పి.హెచ్.సి., అర్బన్ పి.హెచ్.సి. లలో



పనిచేస్తున్న వైద్య సిబ్బంది వివరాలను సమగ్రంగా సమర్పించాలని, ప్రతి కేంద్రంలో మంజూరు చేసిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, ఈ నివేదిక ఆధారంగా జిల్లాలో సిబ్బంది ఎక్కడ తక్కువగా ఉన్నారో గుర్తించి తక్షణమే సరి చేయడానికి అవకాశం ఉంటుందని, డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యను కూడా ఖచ్చితంగా ధృవీకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఏఓ డాక్టర్ మోత్యను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యాధికారిణి ఐ. దేవి శ్రీ, నర్సింగ్ అధికారిణి సయ్యద్ షమీమ్, ఫార్మసిస్ట్ ఎస్.కే. ముదస్సర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ -దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జర్నలిస్టుల అక్రెడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక తెలిపారు. ఈ ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అందిన దరఖాస్తుల ను ఏప్రిల్ 10వ తేదీన నిర్వహించే రాష్ట్ర స్థాయి అక్రెడిటేషన్ కమిటీ సమావేశంలో పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు తమ దరఖాస్తులను ఆన్లైన్‌లో సమర్పించాలని సూచించారు. అక్రెడిటేషన్ జారీ ప్రక్రియను ఏప్రిల్ నెలలోనే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఇదే విధంగా జిల్లా స్థాయిలో కూడా ఈ నెలలోనే కమిటీ సమావేశాలు నిర్వహించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. కావున జిల్లా స్థాయిలో అక్రెడిటేషన్‌కు అర్హులైన జర్నలిస్టులు వెంటనే ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని సిహెచ్. ప్రియాంక కోరారు.

## ఖమ్మం ఎం పీ రఘురామ రెడ్డి చేతుల మీదుగా సీ ఎం ఆర్ చెక్కులు అందజేత

-హర్షం వ్యక్తం చేసిన సింగరేణి ప్రజలు

-సింగరేణి మండల గ్రామాల అభివృద్ధి కై సర్పంచులు విన్నతిపత్రం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ ఏప్రిల్ 07 : సింగరేణి (కారేపల్లి ) మండలంలోని వివిధ గ్రామలా ప్రజలు వివిధ కారణాల వల్ల ఆనారోగ్య సమస్యలతో కార్పొరేట్ హాస్పిటల్ లో అధిక మొత్తం లో బిల్లులు కట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి హార్హులైన ప్రజలకు తమవంతుగా 30% నిధులను లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది. మంగళవారం నాడు సీ ఎం ఆర్ లబ్ధిదారులు ఎం పీ క్యాంపు ఆఫీస్ నుండి ఉత్తర్వులు సింగరేణి మండల ప్రజలకు అందడంతో ఎం పీ రఘురామ రెడ్డి చేతుల మీదుగా సుమారు 36 మందికి 8 లక్షల 81 వెయ్యి ఐదు వందల రూపాయల చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది . ఈ సందర్భంగా ఎం పీ రామసహాయం సింగరేణి మండల ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది . అదేవిధంగా సింగరేణి మండలంలో ఉన్న సర్పంచ్ లు గ్రామ పంచాయతీ లో ఉన్న పలు సమస్యలు అభివృద్ధికొరకు దరఖాస్తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు , అజ్మీరా నరేష్, సింగరేణి మండలం సర్పంచ్ లు అజ్మీరా ఉమా నరేష్ , వద్దే సులోచన రంగారావు , వీసాం మోతీ వీరస్వామి , ధారావత్ వెంకటేశ్వర్లు , గూగులోతు కృష్ణవేణి వీరబాబు, దండు ప్రవీణ్ , ఉందాం రాఘవులు , దారావత్ హేమలత బాలాజీ , గూగులోతు వర లక్ష్మీ , కొమ్ము భద్రం , బానోత్ రూపాల , పొడుగు పెంటయ్య , వార్డ్ మెంబర్ ఆదేర్ల అంజయ్య , వీ. గాంధీ , మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ , పాటి నర్సయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు తోగర శ్రీను , జర్పుల ధోనీ నాయక్ , ఈసం లక్ష్మీ నర్సు , హచ్చు నాయక్ (హర్ష ), నరేష్ , బద్దె నాయక్ , రవీందర్ రెడ్డి , రెడ్డబోయిన జగ్గయ్య , గుంపిడి నాగేశ్వరావు , తదితరులు పాల్గొన్నారు.

## గీతం విశ్వవిద్యాలయంలో పీహెచ్.డీ. ప్రవేశాలు

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2026-27 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్.డీ.ప్రోగ్రామ్‌లలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ ప్రొఫెసర్ రామగోపాల్ తెలిపారు. హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నం ప్రాంగణాలలో ఈ కోర్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, లా విభాగాలలో ఫుల్-టైమ్ పీహెచ్.డీ. ప్రవేశాలు కల్పించబడుతున్నాయి. పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ విభాగాలలో ఎక్స్ట్రామ్యూరల్ పీహెచ్.డీ. ప్రోగ్రామ్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. సంబంధిత మాస్టర్స్ డిగ్రీలో కనీసం 55 శాతం మార్కులు, లేదా నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీలో 75 శాతం మార్కులు, లేదా ఎం.ఫిల్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు కూడా అప్లై చేయవచ్చన్నారు. ఎంపిక గీతం రీసెర్చ్ అడ్మిషన్స్ టెస్ట్ (జిఆర్ ఈఏటి) ఇంటర్వ్యూ ఆధారంగా జరుగుతుంది. యుజిసి-ఎన్ఏటి, సిఎస్ ఐఆర్-ఎన్ఈటి, గెట్, జిపిఏటి, ఐ సి ఏ ఆర్, డిబిటి- జేఆర్ఎఫ్ అర్హత ఉన్నవారికి రాత పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుంది. దరఖాస్తుల చివరి 2026 మే 11 కాగా, ఆన్‌లైన్ పరీక్ష మే 23న, ఆఫ్‌లైన్ పరీక్ష మే 30న నిర్వహించనున్నారు. కోర్సులు 2026 ఆగస్టు 24న ప్రారంభమవుతాయి. అర్హత కలిగిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. అభ్యర్థులకు నెలకు రూ.33,000 ఫెలోషిప్ మూడు సంవత్సరాల పాటు అందించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఫ్రిజూం: తీవంముతీఎ్ట్రుఃఎఅంంఆశీఅం.స్త్రఘుఎ.వంబ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా గోపాల్ మిశ్రా ఎన్నిక

-ఏకగ్రీవ ఎన్నికకు వర్కింగ్ కమిటీ ఆమోదం

-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



న్యూఢిల్లీ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడిగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు గోపాల్ మిశ్రా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ సోమవారం న్యూఢిల్లీలో ముగిసింది. దేశవ్యాప్తంగా ప్రతినిధుల ఓటింగ్ అనంతరం వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం ప్రకటించారు. ప్రధాన ఎన్నికల అధికారి సంతోష్ చతుర్వేది, సహాయ ఎన్నికల అధికారులు మామిడి సోమయ్య, మరూఫ్ రజా ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. గత అధ్యక్షుడు డాక్టర్ కే.విక్రమరావు మరణంతో ఈ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడు గోపాల్ మిశ్రా మాట్లాడుతూ..వర్కింగ్ జర్నలిస్టులు ఆర్థిక సంక్షోభం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఉపాధి రక్షణ, డిజిటల్ వేతన భద్రత సాధన తమ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా పాల్గొని, డాక్టర్ విక్రమ్ రావు సేవలను కొనియాడారు. గోపాల్ మిశ్రా గతంలో 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా', 'నేషనల్ హెరాల్డ్'లో సీనియర్ పదవులు నిర్వహించారు. సమావేశాలలో ఉపేంద్ర సింగ్ రాథోడ్, రజత్ మిశ్రా, పి.ఆనందం, కె. విశ్వదేవరావు, సల్మాన్ ఖాన్ (మధ్యప్రదేశ్)తో పాటు వివిధ రాష్ట్రాల నాయకులు హసీబ్ సిద్దిఖీ, దేవరాజ్ సింగ్, ప్రమోద్ దత్, సుధీర్ మధుకర్, సి. భూపతి, భరత్ భూషణ్, దీపక్ కుమార్, నమిత బోరా, శాంత కుమారి, నారాయణ్ వైద్య, ఓం ప్రకాష్ సింగ్, ముఖేష్ కుమార్, బిజోయ్ పాల్, అమిత్ రాయ్, అరుణ్ శర్మ, ప్రయాగ్ పాండే, ప్రేమ్ కాంత్ తివారీ, నితిన్ శ్రీవాత్సవ, వి.రవికుమార్, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.


## మదినగూడలో కల్వర్టు లేక ప్రజల ఆవేదన..ప్రజావాణిలో మళ్లీ ఫిర్యాదు

19 సార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు మంజీరా రోడ్డుపై సమస్య యథాతథం

-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..ప్రజల కోసం మల్లారెడ్డి పోరాటం

-ప్రజావాణిలో ఫిర్యాదు, ప్రజల ఇబ్బందులు తీర్చాలని విజ్ఞప్తి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ,): మదినగూడ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డుపై కల్వర్టు నిర్మాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు నమోదైంది. ఈ మేరకు "ప్రజల కోసం" తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యపై ఇప్పటికే దాదాపు 19 సార్లు మియాపూర్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం లభించలేదని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీదేవికి పలుమార్లు సూచనలు చేసినప్పటికీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించలేదని ఆరోపించారు. ప్రస్తుతం కల్వర్టు లేకపోవడంతో పైప్రాంతాల నుంచి వచ్చే మురికినీరు మంజీరా రోడ్డుపై ఆగిపోయి సమీప ఇళ్లలోకి చేరుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే కల్వర్టు నిర్మాణానికి మంజూరు చేసి పనులు ప్రారంభించాలని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మిద్దెల మల్లారెడ్డి అధికారులను కోరారు.

## చెస్ తో .... మేదస్సు విద్యార్థులకు చదరంగం మెలకువలు నేర్పండి

చెస్ తో మొబైల్ కు దూరం చేయొచ్చు నిపుణుల అభిప్రాయం



నారాయణపేట ఏప్రిల్ 7(లోకల్ గైడ్ :చెస్ అనేది మేధస్సుకు పదును పెట్టే సాధనం.చెస్ ఆటతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు.చెస్ విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచ నా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించే ఒక మానసిక క్రీడ .ప్రతి ఒక్కరు చెస్ ఆటను ప్రోత్సహించాలని అంటున్నారు."మొబైల్కు దూరం పుస్తకాలకు దగ్గరం"చెస్ ఆడడం వల్ల విద్యార్థులు మొబైల్ వినియోగానికి దూరమై, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకుంటారు.చదువుపై ఏకాగ్రత పెరుగు తుంది.మొబైల్ లో వచ్చే అనవసరమైన గేమ్స్ కు దూరం చేయొచ్చు.సైబర్ నేరాలకు ఆస్కారం లేకుండా పోయింది."గణితంలో లాజికల్ థింకింగ్కు చెస్ తోడ్పాటు"చెస్ ద్వారా లాజికల్ థింకింగ్ పెరిగి, గణితంలో చదువులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు.చదువుపై పట్టు సాధించవచ్చు. మేధా శక్తి అబ్బుతుంది."ప్రతి పాఠశాలలో చెస్కు ఒకరోజు కేటాయించాలి"ప్రతి పాఠశాలలో వారానికి కనీసం ఒకరోజు చెస్ ఆటకు కేటాయించాలనీ సూచిస్తున్నారు.దాంతో దురాలోచనలకి విద్యార్థులు దూరం అయ్యే అవకాశం ఉంది.చెస్ గేమ్ పై మక్కువ పెరిగితే విద్యార్థి జీవిత ఆలోచన మెరుగు పడుతుంది."ప్రతి కదలికలో ఆలోచన అవసరం"చెస్లో ప్రతి కదలిక ముందస్తు ఆలోచనతో ఉండాలని, ఇది విద్యార్థుల్లో ఓర్పు, ప్రణాళికా దృష్టి, సమ స్యల పరిష్కార నైపుణ్యా లను పెంచుతుంది. ప్రొజెక్టర్ ద్వారా చదరంగం బోర్డు నిర్మాణం, ప్రాథమిక నియమాలు, చెస్ నోటేషన్ విధానం, పోటీలు నిర్వహణ పద్ధతులను వివరించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడుతున్నారు.



## యువత విదేశాలలో ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోండి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట ఏప్రిల్ 7(లోకల్ గైడ్ :మైనారిటీయువత విదేశీ ఉపాధి అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రతీక్ జైన్ సూచించారు. రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరే షన్, హైదరాబాద్, తెలంగా ణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పిం చుటకు పలు దేశాలలో ఉద్యోగావకాశాలు అందు బాటులో ఉంచినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని అర్హత గల మైనారిటీస్ యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియో గం చేసుకొని తమ భవి ష్యత్తును అభివృద్ధి చేసుకో వాలని కోరారు.జర్మనీ దేశంలో రిజిస్టర్డ్ నర్సుల పురుషులు,మహిళలు కోసం అవకాశాలు ఉన్నట్లు జి ఎం ఎం,లేదా బి ఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు సంబంధిత అనుభవం అవసరమని, సంవత్సరానికి సుమారు 1.99 లక్షల నుండి 2.26 లక్షల వరకు వేతనం, అదనంగా ఓవర్టైమ్ ఇతర అలవెన్సులు కల్పించబడ తాయని తెలిపారు. అలాగే జర్మనీలో ఎలక్ట్రిషియన్ ల ట్రాన్స్మిషన్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఐ టి ఐ, డిప్లొమా, బి టెక్ వంటి సాంకేతిక అర్హతలు అవసర మని, నెలకు సుమారు 2910 (భారత కరెన్సీలో సుమారు 3 లక్షలు వేతనం, ఉచిత వసతి సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు.ఖతర్ దోహాలో నర్సింగ్ ఉద్యోగాలకు జి ఎం ఎం లేదా బి ఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు కనీసం 2 సంవత్సరాల అనుభవం తప్పనిసరిగా ఉండాలని, నెలకు 5000 ఖర్ సుమారు 1,21,000 వేతనం, ఉచిత వసతి, రవాణా, విమాన టికెట్, మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించబ డతాయని తెలిపారు. గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ,ఇతర రంగాలలో హౌస్ కీపింగ్, వెయిటర్లు, బార్టెండర్లు, కుక్స్, హోటల్ రిసెప్షనిస్టులు, స్పా థెరపిస్టులు, ఎలక్ట్రిషి యన్లు, ప్లంబర్లు, లైఫ్ గార్డులు, గార్డెనర్లు, బెల్ బాయ్స్, ఫిషర్మెన్ వంటి పలు ఉద్యోగాలు అందుబా టులో ఉన్నాయని, నెలకు సుమారు 97,000 నుండి 1,22,000 వరకు వేతనం కల్పించబడుతుందని తెలిపారు.ఇతర దేశాలలో కూడా అవకాశాలు అందుబా టులో ఉన్నట్లు, ఒమాన్ దేశంలో డైరెక్టర్ స్టడీస్ డెలి వరీ, చీఫ్ ప్రాజెక్ట్స్ టెక్నికల్ ఆఫీసర్ వంటి ఉన్నతస్థాయి పోస్టులు నుండి లాండ్రీ స్టాఫ్, అగ్రికల్చరల్ ఇంజనీర్, కోకోనట్ హార్వెస్టర్, 3డి ప్రింటర్ ఆపరేటర్, అగ్రికల్చర ల్ వర్కర్ వంటి ఉద్యోగాలు 38,000 నుండి 22,81,000 వరకు వేతనాలతో లభిస్తు న్నాయని తెలిపారు. అలాగే ఆస్ట్రేలియా దేశంలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానల్ బీటర్, కార్ మెకానిక్ వంటి టెక్నికల్ ఉద్యోగాలకు నెలకు సుమారు 3,66,000 నుండి 4,00,000 వరకు వేతనం కల్పించబడుతుందని వివ రించారు.ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు సాధారణంగా 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండా లి, ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండాలి, సంబంధిత రంగం లో 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యతఇవ్వబడుతుందని తెలిపారు. వసతి, ఆహా రం మరియు మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌక ర్యాలు సంబంధిత కంపెనీల ద్వారా కల్పించబడతాయని కూడా పేర్కొన్నారు.అర్హత ఆసక్తి కలిగిన మైనారి టీస్ అభ్యర్థులు తమ బయోడేటా / సీవీని వెంటనే కు పంపించవల సిందిగా తెలిపారు.మరిన్ని వివరాలకు 94400 48590, 94400 49937, 94400 51452, 89190 47600 నంబర్లను సంప్రదించవల సిందిగా జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రతీక్ జైన్ తెలిపారు.

## వృద్ధురాలిని కాపాడిన క్షేత్రస్థాయి అధికారి సాయి



నారాయణపేట ఏప్రిల్ 7(లోకల్ గైడ్:నారాయణపేట జిల్లా కేంద్రం లో గురిముల్లా సత్యమ్మ భర్త గోపాల్ రెడ్డి అనే వృద్ధు రాలు రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్నట్లు గమనించిన స్థానిక ట్రాఫిక్ పోలీస్ ఎస్సై ఆమెను సురక్షితంగా మంగళ వారం ఆర్డీఓ కార్యాలయానికి తీసుకువెళ్లారు.ఆర్డీఓ వృద్ధు రాలి వివరాలు తెలుసుకొని వెంటనే క్షేత్రస్థాయి అధికారి సాయికి సమాచారం అందిం చారు. అనంతరం ఆర్డీఓ ఆదేశాల మేరకు వృద్ధురా లిని వయోవృద్ధుల ఆశ్ర మంలో తాత్కాలికంగా చేర్పించారు.వృద్ధురాలికి కుమారుడు ఉన్నట్లు తెలిసి నందున, ఆయనను పిలిపిం చి తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల ను చూసుకోవాలని సూచి స్తూ, అవసరమైతే చట్టపర మైన చర్యలు తీసుకుంటా మని ఆర్డీఓ హెచ్చరించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారి సాయి మాట్లాడు తూ అనాధగా లేదా సహా యం అవసరమైన వృద్ధులు ఎక్కడ కనిపించినా వెంటనే మాకు సమాచారం అందిస్తే తగిన సహాయం అందిస్తా ము" అని తెలిపారు.

## మాజీ ఎంపీపీ పై దాడి చేసిన బీజేపీ నాయకులను అరెస్ట్ చేయాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నారాయణపేట ఏప్రిల్ 7(లోకల్ గైడ్:నారాయణ పేట జిల్లా కృష్ణా మండలం,చేగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లింగ ప్పపై అదే గ్రామ బీజేపీ నాయకులు దాడి చేసి హత్యాయత్నం చేసిన బీజేపీ నాయకులపై 307 నీ ఎం ఎస్ సెక్షన్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని బాహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొది గెలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎస్సీ కులా నికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్ప పై అకారణంగా దాడి చేసిచంపే ప్రయత్నం హత్యా యత్నం కేసు నమో దు చేసి అరెస్ట్ చేయాల్సిన స్థానిక ఎస్సై రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిందితులకు కొమ్ము కాయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఘటన జరిగి పది రోజులు గడుస్తు న్నా నిందితులపై 307 సెక్షన్ ఎందుకు నమోదు చేయలేదో ఎస్సై సమాధానం చెప్పాల న్నారు.రాజకీయ లబ్ది కోసం పార్లమెంటులో మాట్లాడే స్థానిక ఎంపీ డీకే అరుణ ఇప్పుడెందుకు నోరు మెదప డం లేదో చెప్పాలన్నా రు.తక్షణమే హత్యాయత్నం కిందనిందితులను అరెస్టు చేయకుంటే జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు.

## పదోన్నతి బాధ్యత పెంచు తుంది: జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 7(లోకల్ గైడ్: ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవం, మర్యాదలు మరింత పెరుగుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. పోలీసు సేవలు కేవలం విధి నిర్వర్తనకే పరిమితం కాకుం డా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఉండా లని ఆయన అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్య క్రమంలో, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరో లో మహిళా కానిస్టేబుల్గా విధులు నిర్వ హిస్తున్న శ్రీదేవి ఇటీవల హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆమెను అభినందించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ తన చేతుల మీదుగా శ్రీదేవికి హెడ్ కానిస్టే బుల్ హోదాకు సంబంధిం చిన పట్టీలు అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరిం త పెరగడానికి సూచిక అని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతం గా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి బాధితు డిని సానుభూతితో వినడం, వారికి తక్షణ సహాయం అందించడం, న్యాయం జరిగే లా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్ల లు, నిరుపేదలు వంటి బల హీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచిం చారు.అలాగే, శాఖలో క్రమ శిక్షణ, నిజాయితీ, సేవాభా వం వంటి విలువలను పాటి స్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబె ట్టుకోవాలని ఎస్పీ పేర్కొన్నా రు. విధి నిర్వహణలో ఉత్త మ పనితీరు కనబరిస్తే మరి న్ని అవకాశాలు, గుర్తింపు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ ఆర్ బి డిఎస్పీ మహేష్, డిసిఆర్ బి ఎస్సై సునీత, కార్యాల య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి. సిఐటియు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 7. (లోకల్ గైడ్).కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్ పిలుపునిచ్చారు .మంగళవారం నల్గొండ పట్టణంలోని 18 ,19, 35 డివిజన్ లలో వేరువేరుగా సిఐటియు డివిజన్ సమన్వయ కమిటీల సమావేశాలు జరిపి కమిటీలు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం వెట్టి చాకిరి విముక్తి కోసం, కార్మికులకు కనీస హక్కులు ఉండాలని సాగించిన వీరోచిత పోరాటం ద్వారా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు వచ్చాయని ఆ పోరాటంలో ఎంతో మంది రక్తం చిందించి ప్రాణాలర్పించడం ద్వారానే కార్మిక హక్కులు వచ్చాయని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, వ్యాపారవేత్తలకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని మళ్లీ బానిసత్వంలోకి నెట్టే విధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత , ఇతర హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ" కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.18 వ డివిజన్ కన్వీనర్ పి సరిత,కో కన్వీనర్ జు చంద్రకళ,19వ డివిజన్ కన్వీనర్ కొండేటి అంజయ్య కో కన్వీనర్ మొగుదాల రేణుక, 35వ డివిజన్ కన్వీనర్ కుకుడాల విజయలక్ష్మి కో కన్వీనర్ భీమని వెంకటస్వామి లను ఎంపిక చేయడం జరిగింది.వేరువేరు గా జరిగిన ఈ సమావేశాలలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంజి నాగరాజు, కే సునంద, అనురాధ, కల్పన, పద్మ శ్రీ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## 2025 SSC స్పాట్ మూల్యాంకన రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలి.

టి టి జె ఎస్ సి, యు ఎస్ పి సి , జే ఏ సి టి ఓ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 7. (లోకల్ గైడ్)టి టి జె ఎ, సి యు ఎస్ పి సి , జే ఏ సి టి ఓ, నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సరం2025 మార్చి లో నిర్వహించిన యస్.యస్.సి. స్పాట్ మూల్యాంకనం పాల్గొన్న ఉపాధ్యాయులకు పారితోషికం ఇంతవరకు ఇవ్వకపోవడం అలాగే తెలంగాణ ప్రభుత్వం 2024 అక్టోబర్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని పలు మార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారు. 10వ తరగతి మూల్యాంకన విధులకు చెల్లించే పారితోషికం గత 7 సంవత్సరాలుగా పెంచలేదు. ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ ఇప్పటికే రెండుసార్లు పెంచినప్పటికీ ూజ స్పాట్ రేట్లు 7 సంవత్సరాల నుంచి అదే రెమ్యూనరేషన్ కొనసాగిస్తున్నారు. కావున ఎస్ ఎస్ సిస్పాట్ రేట్లు కనీసం 50% పెంచాలని, ఈ సంవత్సరం స్పాట్ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనం పూర్తి కాగానే మూల్యాంకన చివరి రోజునే పారితోషికం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ రోజు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్ ఎస్ సి స్పాట్ మూల్యాంకన కేంద్రం లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల వద్ద టిటిజెఏసి, యుఎస్పిసి, జేఏసీటివో, ఉపాధ్యాయ జె.ఎ.సి. సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన అనంతరం స్పాట్ క్యాంపు అధికారికి వినతిపత్రం అందజేశారు. పదవ తరగతి మూల్యాంకన , కుల గణన పారితోషికం చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తదుపరి భవిష్యత్తు కార్యక్రమాలు మేము నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నుండి కాలం నారాయణరెడ్డి, మేకల జాన్ రెడ్డి, సత్తయ్యలు, టీఎస్ యుటిఎఫ్ నుండి పెరుమాళ్ళ వెంకటేశం, ఎడ్ల సైదులు, నర్రా శేఖర్ రెడ్డి , అరుణ, గేర నరసింహ, నలపరాజు వెంకన్న పద్మ, మమత, శ్యాం, రవీందర్, డిటిఎఫ్ నుండి వెంకటేశ్వర్లు వెంకులు ఏడుకొండలు, ఎస్ టి యు టి ఎస్ నుండి భాను ప్రకాష్ టిఆర్టిఎఫ్ నుండి జనార్ధన్ పండిత పరిషత్ నుండి ఎం.డి యూసీ ఫొద్దీన్, టిటిజెఏసి, యు.ఎస్.పి.సి , జేఏసీటీవో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపన కోసం సిపిఐ పోరాటం.

పల్లా నరసింహా రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7.( లోకల్ గైడ్). సమాజంలో అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని భారత దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విప్లవకర పార్టీ కూడా సిపిఐ మాత్రమే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి తెలియజేశారు. కొండా మల్లేపల్లి మండల కేంద్రంలో నేడు ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో మనుషుల మధ్య విభజన రేఖలు గీసి కులం మతం ప్రాంతం అనే తేడాతో విభజనలు చేస్తున్నారని ఇది మానవ సమాజానికి మంచిది కాదని సిపిఐ ఎప్పుడు భావిస్తుందన్నారు. సమాజంలో ప్రజల పట్ల ఉన్న వివక్షత పోవాలని మనుషులంతా సమానమైన ఉన్నతమైన వ్యవస్థ రావాలని ఆయన పిలుపునిచ్చారు దశాబ్దాలుగా గ్రామాల్లో పట్టణాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుంది సిపిఐ అని ఆయన గుర్తు చేశారు .దేశ స్వాతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదు వేల మంది అమరవీరుల ప్రాణాలు తర్పణ ఇచ్చిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ప్రజల మధ్య ప్రజలకై పని చేసే సిపిఐ పార్టీని బలపరిచి ముందుకు నడిపించాలని ప్రజలకు ఆయన కోరుకున్నారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుద్ధాన్ని అడ్డుపెట్టుకొని నిత్యవసర సరకుల ధరల పెంచుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి సహాయ కార్యదర్శి పెరకేటి వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి.సుదర్శన్ రెడ్డి వల్లమల ఆంజనేయులు మండల నాయకులు సొమ్లా నాయక్, కల్లు చరణ్ రెడ్డి పి శ్రీనివాస్,పి వీరస్వామి, యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు

## ఆర్జాల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిజెపి బృందం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7 .(లోకల్ గైడ్).ఆర్జలభావి వద్ద కొనుగోలు కేంద్రంను బిజెపి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డా'నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూనల్లగొండ జిల్లాలో చాలా చోట్ల మార్చి మొదటి వారం నుంచి వరి కోతలు ప్రారంభం అయ్యాయి. ఎక్కడ చూసినా కొనుగోలు కేంద్రాలన్నీ ధాన్యం రాశులతో కిక్కిరిసి దర్శనమిస్తున్నాయి.ఓ వైపు వరి కోతలు ప్రారంభమై నెలరోజులు అవుతుంటే.. మరోవైపు , ఐకెపి, పిఎసిఎస్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేస్తున్నారంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, బస్తాలు ఇచ్చేదెప్పుడు..? ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలను మిల్లులకు ట్యాగింగ్ చేసేదెప్పుడు..?ాంటాలయ్యేది ఎప్పుడు..? దాన్యం కొనేది ఎప్పుడు..?సందట్లో సడేమియా మాదిరిగా.. రైస్ మిల్లర్లు రైతులను దొరికిన కాడికి దోచుకుంటున్నారు. పాలకులు, అధికారులు మరీ ఇంత నిర్లక్ష్యమా..?ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ఈ విషయాలు తెలియవా..?? అని ప్రశ్నించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1066 వడ్ల కొనుగోలు కేంద్రంలో 100 కూడా ప్రారంభించలేదు. చివరి గింజ కొనుగోలు చేసేంత వరకు బీజేపీ పోరాడుతుంది.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## టి జి ఎస్ఆర్ టి సిపరిరక్షణ దినం. డిమాండ్ బ్యాడ్జి ల తో నిరసన.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 7. (లోకల్ గైడ్)ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా.. మంగళవారం నల్గొండ డిపోలో " ఆర్టీసీ పరిరక్షణ దినం " పాటిస్తూ డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఎస్డబ్ల్యూఎఫ్ రీజియన్ అధ్యక్షుడు కందుల నరసింహ మాట్లాడుతూ ఆర్టీసి ని, ఆర్టీసి ఆస్తులను పరిరక్షించాలని,బస్ భవన్ లోని 'ూ' బ్లాక్ని ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి ఆస్తులపై చేసిన నిర్ణయం సరైన విధంగా అమలు చేయాలని, విద్యుత్ బస్ల విధానంలో మార్పులు చేసి, ఆర్టీసిలకే అవకాశం ఇచ్చి సంస్థను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.కార్మికులను ట్రాన్స్ఫర్స్, రీ క్యాటగిరైజేషన్ చేయడం ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ డిపో ఎస్డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు ఏం నరసింహయ్య కార్యదర్శి గులాం రసూల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలి

...... జిల్లా కలెక్టర్ అంకిత్అశ్వారావుపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మెనూ పాటించకుంటే కఠిన చర్యలు తప్పవుయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థల పరిశీలన



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ప్రభుత్వ విద్యార్థులకు, ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యమైన వసతులు కల్పించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం ఆయన అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేయడంతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ముందుగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థుల భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్లో ఉన్న బెల్లం, చింతపండు, కూరగాయలను తనిఖీ చేసిన ఆయన, నాణ్యత విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులను కూడా ఆహార నాణ్యత పరిశీలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, జిల్లాలో మెనూ సక్రమంగా అమలు కావడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. అశ్వారావుపేట ప్రాంతీయ ఆసుపత్రి తనిఖీ సందర్భంగా కలెక్టర్ కీలక లోపాలను గుర్తించారు. రోగులకు అందించే భోజనంలో అరటిపండ్లు, గుడ్లు లేకపోవడంపై కాంట్రాక్టరును నిలదీశారు. ఒక్కో రోగికి రూ. 80 ప్రభుత్వం చెల్లిస్తుంటే, నాణ్యత లోపించడంపై ఆర్.ఎం.ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్-రే, స్కానింగ్ విభాగాల్లో జాప్యంపై రోగుల నుంచి ఫిర్యాదులు అందాయి. రేడియాలజీ టెక్నీషియన్ల కొరతను త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. స్థల విస్తీర్ణం, రవాణా సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. మౌలిక వసతుల కల్పనలో



ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్ఎంఓ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు సంగీత తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలు.

### గడియారం సెంటర్ నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వరకు ప్రజానాట్యమండలి కళాకారుల ర్యాలీ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7 .(లోకల్ గైడ్) ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగాయి .జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కార్యదర్శులు వర్గ సభ్యులు ఆమనగంటి ఐలయ్య చింతల విజయ అధ్యక్షతన జరిగింది. మహాసభ కి ముఖ్య అతిథిగా పి ఎన్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ పాల్గొని మాట్లాడుతూలి మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్యమండలి కళకళ కోసం కాదు కళ ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకం పోరాట ఆయుధం గ మలచుకొని ప్రజల చైతన్యం కోసం నిరంతరం పాటయి ఆటై ముందుకు సాగుతుంది ప్రజానాట్యమండలని ఈ సందర్భంగా వారున్నారు నీటికి చలం ఉంటేనే ఏటికి వరదొస్తుంది నిప్పున జ్వలనం ఉంటేనే గుప్పున మంటొ వస్తుంది అంటారు సినారె నీటికి చైతన్యం చలనం నిప్పుకు చైతన్యం జననం ప్రకృతికైనా సామాజిక సమాజానికైనా ఈ చైతన్యమే పురోగమనం సాధనం అని వారన్నారు ఆ చైతన్యానికి ప్రతిరూపంగా 82 వసంతాలలో ప్రజా జీవితంలో విడదీయరాని భాగమై వ్యక్తీకరించి ఓ సువిశాల మధ్యమం ప్రజానాట్యమండలని వారన్నారు ప్రజా శ్రామిక సోదరుల నుండి పుట్టిన జానపద గ్రామీణ కలలు ప్రపంచీకరణ పడక నీడలో వస్తున్న వింత పోకడల్లో నిర్వీర్యం అవుతున్నాయని మానవత్వ మానవ సంబంధాలు కుటుంబ జీవన వ్యవస్థలు తిరోగమనములు పయనిస్తున్నాయని ఆటపాటలతోనే జీవన వృత్తిగా మంచుకున్న ఈ నేపథ్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పోరాటాల గడ్డ నల్లగొండ జిల్లా 8వ మహాసభలు జరుపుకోవడ జరుపుకోవడం గర్వకారణమని అన్నారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి కళాకారులు జానపద కళాకారులకి ప్రభుత్వ పథకాలు అన్ని వర్తించే విధంగా చూడాలని సారథి కళాకారు లాగా జానపద కళాకారులకు పెన్షన్లు ఉద్యోగాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లను అమలు చేయాలని ఇండ్లు ఇండ్ల స్థలాలు బస్ పాసులు రైలు పాసులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు నల్లగొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రవీంద్ర భారతి లాగా నల్లగొండలో మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.మహాసభల ప్రారంభానికి ముందు పెద్ద గడియారం నుండి యుటిఎఫ్ కార్యాలయం వరకు కళాకారుల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్, ఎం జె వినోద్ కుమార్,ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు మాద సైదులు పుట్టల సైదులు సహాయ కార్యదర్శి పల్లె ప్రసాద్ బట్టు రామచంద్రం దుబ్బ రామచంద్రం జిల్లా కమిటీ సభ్యులు చిలుకూరు బిక్షం ఏర్పుల కవిత గోగు అంజయ్య అమలాపురం సుమలత పోలేని నరేష్ దండు శంకర్ దండు సాయి పగిల్ల యాదయ్య రమణ జిట్ట స్వామి వంగూరి శ్రీశైలం అరుణ జ్యోతి యాదమ్మ సుశీల కౌసల్య రావులమ్మ వెంకటమ్మ పద్మ యశోద తదితరులు పాల్గొన్నారు.

## అపరిచితుల పట్ల అప్రమ త్తంగా ఉండాలి: షీ టీమ్ పోలీసులు




నారాయణపేట ఏప్రిల్ 7(లోకల్ గైడ్):అపరిచితుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట షి టీం పోలీసు సూచించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్లో మంగళవారం విద్యార్థిను లకు షీ టీమ్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ప్రస్తు తం జరుగుతున్న పబ్లిక్ పరీ క్షల నేపథ్యంలో విద్యార్థిను లు పరీక్షా కేంద్రాలకు వెళ్లే సమయంలో, తిరిగి ఇంటికి వచ్చే సమయంలో అపరిచి త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది విద్యార్థినులకు పలు ముఖ్య సూచనలు అందించారు. అపరిచితులు మాట్లాడేందుకు ప్రయత్నిం చినా, లిఫ్ట్ ఇవ్వమని అడిగి నా, ఏవైనా అనుమానాస్పద ప్రవర్తన గమనించినా వెంట నే తల్లిదండ్రులకు లేదా పోలీ సులకు సమాచారం అందిం చాలని తెలిపారు. అవస రమైతే అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచించారు.విద్యార్థినులు తమ భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలను ఆత్మవి శ్వాసంతో రాయాలని, ఎటువంటి భయాందోళ నలకు గురి కాకుండా చదు వుపై పూర్తి దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. పరీక్షలు జీవితంలో ఒక భాగమే తప్ప అంతిమ లక్ష్యం కాదని, ఉన్న త విద్య,మంచి కెరీర్ సాధన కోసం ఇప్పటినుంచే లక్ష్యాల ను నిర్దేశించుకోవాలని సూచించారు.అదేవిధంగా, టెన్త్ తరగతి అనంతరం ఇంటర్మీడియట్‌లో ఏ కోర్సు ఎంచుకోవాలో ముందుగానే ఆలోచించి, తమ ఆసక్తులు, సామర్థ్యాలు, భవిష్యత్తు అవకాశాలను దృష్టిలో పెట్టు కుని సరైన సబ్జెక్టులను ఎంచుకోవాలని వివరించా రు. సరైన అవగాహన లేకుం డా కోర్సులు ఎంచుకుంటే తరువాత ఇబ్బందులు ఎదు రవుతాయని హెచ్చరించారు.ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, చేన ప్ప మాట్లాడుతూ విద్యార్థిను లు తమ భద్రతపై ఎల్లప్పు డూ అప్రమత్తంగా ఉండాల ని, సోషల్ మీడియా వినియో గంలో జాగ్రత్తలు పాటించా లని, వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకో కూడదని సూచించారు. ఏదైనా వేధింపులు, అనుమా నాస్పద పరిస్థితులు ఎదురై తే వెంటనే షీ టీమ్‌ను సంప్ర దించాలని తెలిపారు. కార్యక్ర మంలో భాగంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ భద్రత, మహిళల హెల్ప్‌లైన్ సేవలపై కూడా అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు కవిత, జ్యోతి, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 7 .(లోకల్ గైడ్):కుంటాల మండలంలోని వెంకూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ వ్యవస్థ ద్వారానే గ్రామంలో అభివృద్ధి పనులు సజావుగా జరుగుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఓలా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భవనం గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గల్లీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో, స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే కుళాయి నీటి సరఫరాను ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరల్డ్ హెల్త్ డే సందర్భంగా సిద్దిపేటలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 07: సిద్దిపేట జిల్లా లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ సూచనల మేరకు, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్ శ్రీమతి కె. సాయి రమాదేవి ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, సిద్దిపేట ఆధ్వర్యంలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ ఎ. శ్రీకర్ రెడ్డి మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ ఎమ్. రవి కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యానికి మించిన సంపద ఏదీ లేదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే అన్ని పనులు సక్రమంగా చేయగలరని తెలిపారు. మంచి ఆహార అలవాట్లు పాటించడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, యోగా మరియు వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.అలాగే ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తినే ఆహారంలో శుభ్రత మరియు పోషక విలువలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీమతి జ్యోతి, వీూనజుూ శ్రీ కె. సమయ్య, న్యాయసేవ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పాటుపడతా

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 7 (లోకల్ గైడ్) : 20 కోట్ల నిధులతో భైంసా నుండి నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ రోడ్ కు శంకుస్థాపన ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే ల చే ప్రొసీడింగ్స్ లు తీసుకోవడం ఏంటి ప్రొటోకల్ ఉల్లంఘించిన సర్పంచ్ ల పై చర్యలు తప్పవు అన్న ఎమ్మెల్యే రాజకీయాలకతీతంగా ముధోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం కుబీర్ మండలంలోని మాలేగామ్ గ్రామంలో భైంసా నుండి మిర్జాపూర్, లింగా,కుంబి, నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ వరకు 20 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గత పది సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న రహదారిని బాగు చేయడం జరుగుతుందన్నారు. దశలవారీగా గ్రామీణ రోడ్లను మెరుగుపరుస్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను నియోజకవర్గ శాసనసభ్యునిగా కలవడం జరిగిందన్నారు. అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రిని మంత్రులను, ప్రధానమంత్రిని కేంద్ర మంత్రులను, కలవడం జరుగుతుందన్నారు. బాసర ఆలయానికి నిధులు మంజూరు చేయాలని, గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఆలయ అభివృద్ధి కుంటుపడిందని పలుమార్లు శాసనసభలో ప్రస్తావించడంతోపాటు, ముఖ్యమంత్రికి మంత్రులను కలవడం జరిగిందన్నారు. 75 సంవత్సరాల చరిత్రలో తాను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుండి ఎవ్వరు మాట్లాడని విధంగా బాసర ఆలయం గురించి ఎక్కువగా మాట్లాడటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలుమార్లు సమస్యలు విన్నవించడంతో ఒకేసారి ఆలయ నిర్మాణానికి 225 కోట్లు, ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు నిధులు మంజూరు కావడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అప్పట్లో నిధులు మంజూరు చేయకపోతే మంత్రి కొండా సురేఖ సమక్షంలో భిక్షాటన చేసైనా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి కోసం ప్రోటోకాల్ ప్రకారం అందరినీ విన్నవిస్తున్న దశల వారిగా నిధులు తెచ్చుకుంటున్నామని అన్నారు. అయితే ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే వద్ద కొంతమంది సర్పంచ్ లు ప్రొసీడింగ్ లు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా కొందరు సర్పంచ్ వ్యవహరించాల్సిందిగా సూచించారు. తప్పు చేస్తే నా పని నేను చేయాల్సి వస్తుందని, అభివృద్ధి పనులు చేయడానికి స్వాగతిస్తానని, తన ప్రతిష్టకు భంగం కలిగిస్తానంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన వద్ద భేదాభిప్రాయాలు లేవని రాజకీయాలకతీతంగా అందరి పనులు చేస్తానని సూచించారు. సరస్వతి అమ్మవారి ఆశీర్వాదం తనపై ఉందని నా హాయంలో ఆలయపున నిర్మాణం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రెండున్నర సంవత్సరాల్లో పార్టీలకు అతీతంగా నాలుగు వేల మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## చిన్నారి జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 07:అక్బరుపేట-భూంపల్లి మండలం లోని భూంపల్లి గ్రామంలో నిర్వహించిన చిన్నారి మొదటి జన్మదిన వేడుకలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.భూంపల్లి గ్రామానికి చెందిన పాపని స్వామి (కానిస్టేబుల్) కూతురు మొదటి జన్మదిన వేడుకను గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ వెంకటయ్య గారు చిన్నారికి ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు అక్బరుపేట-భూంపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మండల కుమార్, సీనియర్ నాయకులు బోయ శ్రీనివాస్, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం, వార్డ్ సభ్యులు ప్రవీణ్, సందీప్, సాయిరాం, కనకరాజు, రాము, రాజు, మల్లేశం, బాలు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి దాసరి బాణయ్యకు దళిత రత్న అవార్డు....



బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపకులు రేగుంట సునీల్ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి ఉత్సవాలలో ఉత్సవాల కమిటీ చైర్మన్ గుమ్మడి సుదర్శన్ బాబు,వైస్ చైర్మన్మేతరి రోజారాణి మాదిగ ల చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు.జిల్లాలో దళితుల అభ్యున్నతికి కృషి చేస్తు నిత్యం వారికి అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయనకు అవార్డు దక్కడం అభినందనీయమని తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్,పలువురు ప్రత్యేకంగా అభినందించారు.ఆయనకు అరుదైన ఈ అవార్డు దక్కడం బెల్లంపల్లి పట్టణ ప్రజలకు గర్వకారణం అని పేర్కొన్నారు.తనకు ఈ అవార్డు దక్కడంతో తన సేవల పట్ల మరింత బాధ్యత పెరిగిందని దళితుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఇక్కడ చేయనోడు అక్కడికి పోయి నీతులు చెబుతున్నాడు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7 .(లోకల్ గైడ్)ఇటీవల కేరళ రాష్ట్ర ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ని విమర్శించడం విడ్డూరంగా ఉంది అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు విమర్శించారు . మంగళవారం వారు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురై చనిపోయిన వారు, వికలాంగులైన వారికి ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా 20 కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి సీఎం రేవంత్ రెడ్డి ఇస్తామంటున్నారు తప్ప ఇప్పటివరకు ఇవ్వలేదు అని అన్నారు. 2024 జూలై 14 వ తేదీన స్వయంగా వారికి మేము గుర్తు చేస్తే ఈరోజే ఇస్తానని చెప్పాడు. అది చెప్పి కూడా 20 నెలలవుతున్నా అతిగతి లేదు అన్నారు. గీత కార్మికులకు పెన్షన్ 4వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచుతామన్నారు. ఇప్పటివరకు దాని ఊసే లేదు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు అని విమర్శించారు. కేరళ ఎల్ డి ఎఫ్ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుంది. దేశంలోనే ఆదర్శవంతంగా నీరా పాలసీ అమలు చేస్తుంది. ఒక సామాన్యమైన కల్లు గీత కార్మిక కుటుంబంలో నుండి వచ్చిన కామ్రేడ్ పినరై విజయన్ ను ముఖ్యమంత్రిని చేసింది. 10 సంవత్సరాల పాటు వారు కేరళ ప్రభుత్వం ను విజయపథంలో నడిపారు. దేశంలోనే ఆదర్శవంత రాష్ట్రంగా నిలిపారు. అలాంటి గొప్ప వ్యక్తిని రేవంత్ రెడ్డి విమర్శించడం సూర్యునిపై ఉమ్మి వేయడమే అన్నారు . ఇలాంటి దిగజారుడు మాటలు కట్టిపెట్టి రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు చేయండి. కేరళలో తిరిగి మూడోసారి లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధికారంలోకి రావాలని ఆశిద్దాం అన్నారు .

## మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 7, (లోకల్ గైడ్ ) . పట్టణంలోని ప్రముఖ డాక్టర్ మిట్టపల్లి జనార్ధన్ సువర్ణ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ,వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో, స్థానిక సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తన 25వ వివాహ వార్షికోత్సవాన్ని విద్యార్థుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి సిబ్బంది వరలక్ష్మి సల్మా రాజు రాజేంద్రప్రసాద్ వాసవి క్లబ్ సభ్యులు మిట్టపల్లి వాత్సవ్ సంతోషిని మురారిశెట్టి శంకర్ నందిని పాల్గొన్నారు




## ఏకగ్రీవంగా కమిటీ ఎన్నికలు అంబేద్కర్ జయంతి వేడుకలకు సిద్ధమైన చర్ల మండలం



చర్ల : లోకల్ గైడ్ :భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు సమన్వయకర్త కొంగూరు రమణారావు, కమిటీ గౌరవ అధ్యక్షులు దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు తడికల లాలయ్య, కార్యదర్శి మచ్చ రామారావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా తోటమల్ల రమణమూర్తి, కార్యదర్శిగా బందెల చంటి, ఉపాధ్యక్షులుగా మచ్చ రాజా, ఏడెల్లి గణపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కాళ్ళ కృష్ణ, ముసలి సతీష్, కోశాధికారులుగా మచ్చా వీరభద్రం, మోత్కూరి ప్రభాకర్‌లను ఎంపిక చేశారు.కమిటీ సభ్యులుగా కనుక భద్రం, నల్లగట్ల నరసింహమూర్తి, తోటమల్ల వరప్రసాద్, అలవాల కృష్ణ, తోటమల్ల విజయరావు, చెన్నం రామ్మూర్తి, గుద్దేటి నాగరాజు, బిశ్వాస్ గోపాల్, తడికల నరేష్, పాముల సాంబశివరావు, కారంపూడి సాల్మన్, రూంజా సుమన్, కొంగూరు సత్యనారాయణ, మేడబత్తిని గోవర్ధన్, నిట్ట అబ్బులు, తడికల బుల్లబ్బాయి, నల్లగట్ల ప్రేమ్ సాగర్, రావులపల్లి చంటి, చింతల భాస్కర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 14న జరగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ జయంతి కార్యక్రమం అనంతరం భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఈరోజు 07.04.2025 ప్రపంచ ఆరోగ్యం దినోత్సవం సందర్బంగా లయన్స్ క్లబ్ అఫ్




బెల్లంపల్లి శ్రీశక్తి ఉచిత మధుమేహ పరీక్షలు, బ్లడ్ ప్రెషర్ మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో 146 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 28 మందికి అధిక బీ౹ ఉండగా 36 మందికి షుగర్ ఎక్కువగా వున్నది. వారిని సంబంధిత డాక్టర్లను సంప్రదించాలసిందిగా సూచించడం జరిగినది. అలాగే 26 మందికి ఉచిత కంటి ఆపరేషన్స్ కొరకు బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్స్ చేయించడానికి నిర్ణంచడం జరిగినది. అలాగే 40 మందికి అవసరమైన కంటి అద్దాలు ఉచితంగా అందజేయడం జరిగినది. ఇంకా 16 మందికి అవసరమైన లెన్స్ వేసి అందించడానికి నిర్ణంచడం జరిగింది. ఈ కంటి అద్దాలను లయన్స్ క్లబ్ బెల్లంపల్లి సభ్యులు లయన్ రెడ్డి శ్రీనివాస్ గారు ఉచితంగా అందజేశారు. ఈరోజు కార్యక్రమంలో ప్రెసిడెంట్ దీకొండ లత,ౣణ+ లయన్ =. నారాయణ రెడ్డి, 11 వ వార్డు కౌన్సిలర్ గాలి సుమలత గారు, క్లబ్ సెక్రెటరీ మెరుగు సంధ్య, ట్రెజరర్ నూనె శోభారాణి, 1ఠ. ౢూ ఖ. విజయలక్ష్మి , =జ దేవులపల్లి రాజయ్య, కాబినెట్ సభ్యులు దీకొండ రాజలింగం మరియు లయన్స్ క్లబ్ బెల్లంపల్లి సభ్యులు వినోద్, మేరుగు ప్రభాకర్, నూనె ప్రభాకర్, నెల్లి సమ్మయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క కిరణ్, కనుకుంట్ల వేణుగోపాల్, లింగాల రాజశేఖర్, బత్తుల రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ని ఆదరించండి....




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈరోజు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాల నిర్వహించిన సిపిఐని ఆదరించి చేయూత నివ్వాలని ప్రజా పోరాటాలు మరింత బలోపేతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని ఆమె అన్నారు అదేవిధంగా అకాల వర్షం వలన నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతుల నిరుపేద ప్రజల వ్యాపారుల చిన్నచిన్న వ్యాపారస్తుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆమె అన్నారు కమ్యూనిస్టు పార్టీ బలోపేతడానికి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ పేరుతో కామారెడ్డి పట్టణంలో కిరాణా బట్టల షాపులు ఇతర వ్యాపారస్తులను కలవడం జరిగిందని వారి ఆర్థిక సాయంతో పోరాటాలకు ఆర్థిక సహకారం అందించాలని ఆమె కామారెడ్డి ప్రజలను కోరడం జరిగింది వ్యాపారస్తు నుంచి సానుకూలంగా స్పందిస్తూ సహకరించడం జరిగిందని సహకరించిన వ్యాపారస్తులకు విప్లవవి వందనాలు తెలియజేయడం జరిగింది ఈ ఇంటింటికి సిపిఐ . సామూహిక విరాళాల సేకరణ. ప్రజా పోరాటాలు వర్ధిల్లాలి నినాదంతో కామారెడ్డి ప్రజలను వ్యాపారస్తులు కలవడం జరిగిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్.ఎజూశ్రీ జిల్లా సహాయ కార్యదర్శి. పి బాలరాజ్ జిల్లా నాయకులు ఎం దేవయ్య ఎం రాజమణి. జి మల్లేష్. ఎం ప్రవీణ్ అశోక్. ఏఐఎస్ఎఫ్ నాయకులు సంపత్ శివప్రసాద సుమన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రజల సమస్యలపై చురుకుగా స్పందిస్తూ...
# పరిష్కార దిశగా దూసుకుపోతున్న..

ముద్దనూరు గ్రామ సర్పంచ్ యరమల రామ్మోహన్ రెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తండ్రి బాటలో తనయుడు..



ఖమ్మం/ తల్లాడ/ఏప్రిల్ /7:లోకల్ గైడ్ :ప్రజల కోసం పని చేసే నిజమైన ప్రభుత్వం అంటే తెలంగాణ ప్రభుత్వం చేతుల్లో చూపిస్తోంది. ముద్దనూరు గ్రామ సర్పంచ్ యరమల రామ్మోహన్ రెడ్డి అన్నారు. కేవలం మాటలు కాదు . 99 రోజుల ప్రజా పాలన. ప్రగతి ప్రణాళికలో యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తూ.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తుంది. ఇదే నిజమేనా ప్రజా పాలన. అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముద్దనూరు గ్రామ సర్పంచ్ యరమల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా, వీధిలైట్లు సమస్య పరిష్కారం, శానిటేషన్ సమస్యలను ప్రజల నుండి తెలుసుకొని 2లక్షల రూపాయలతో నూతన రెండు బోర్లను రంగాపురం గ్రామాల్లో ఒకటి, స్మశాన వాటికలో మరొకటిని నూతనంగా ప్రారంభించారు.



శుభ్రపరిచారు. పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లను క్లీన్ చేయించారు. నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు నూతన స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తన తండ్రి సర్పంచ్ గా యరమల వెంకటేశ్వర రెడ్డి ప్రజాసేవకే ముందున్నారన్నారు. తన తండ్రి ఆశయ సాధనలో ముందుండి ప్రజా సంక్షేమాన్ని నెరవేర్చుటలో ముందు ఉంటానని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు శుభ్రత పరిశుభ్రత పాటించాలని, ఇంటి వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తడి చెత్త పొడి చెత్తను బండిలో వెయ్యాలని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ కంభంపాటి పద్మ, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల నిర్లక్ష్యానికి ముగింపు
## ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషితో
## భీమేశ్వర స్వామి ఆలయానికి 1.80 కోట్ల భారీ నిధులు



సంతాయి పేట్‌లో భీమేశ్వర స్వామి ఆలయ దర్శనం

ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి ఘన సన్మానం



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7+తాడ్వాయి మండలం సంతాయి పేట్ గ్రామంలో ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.ప్రకృతి ఒడిలో ఉన్న భీమేశ్వరాలయానికి చారిత్రక ప్రాధాన్యత ఉంది. పాండవులు అరణ్యవాస సమయంలో ఇక్కడ సంచరించారని, ఆ సమయంలో భీముడు ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారని స్థల పురాణం చెబుతోంది. ఇక్కడ శివుడు పంచముఖంగా దర్శనమిస్తాడు.ఎన్నో ప్రత్యేకతలున్న ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయడం కోసం ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల్లో పలుమార్లు ఆలయం గురించి ప్రస్తావించారు. పలుమార్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతిని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషి ఫలించి, తెలంగాణ ప్రభుత్వం రూ.1.80 కోట్ల నిధులను మంజూరు చేసింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కూర్చుని సమస్యలు తెలుసుకుని చర్చించారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ,దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన భీమేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించడం తన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో ఈ ఆలయాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జుక్కల్‌లో అభివృద్ధి జోరు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారి సుడిగాలి పర్యటన...



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7+జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈరోజు డోంగ్లి, మద్నూర్, బిచ్కుంద మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు మరియు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడంతో పాటు, రైతులకు ఎంతో ఉపయోగపడే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అభివృద్ధి పనులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల అవసరాలను తీర్చడంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు కీలక పాత్ర పోషిస్తుండగా, కార్యక్రమాల నిర్వహణలో డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ గారు చురుకైన పాత్ర పోషించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు ఘన స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




హైదరాబాద్ :లోకల్ గైడ్ :రవీంద్రభారతిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విశిష్ట సేవలు అందించినందుకు డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లి డా. ఎన్. కిరణ్ కుమార్, డా. బి. శివరామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్లూరు డా. రామ్ శరణ్ లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజా నరసింహా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంతు, టీవీవీపీ కమీషనర్ డా. అజయ్ కుమార్ ల చేతులమీదుగా అవార్డుతోపాటు సత్కారం పొందారు.

## ఫిర్యాదులపై స్పందన లేని తహసీల్దార్ పై
## ఆదివాసి సంఘాల ఆగ్రహం బదిలీ చేయాలని డిమాండ్

గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ

చర్ల : లోకల్ గైడ్ :చర్ల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావును తక్షణమే బదిలీ చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన తాసిల్దారుల బదిలీలలో చర్ల తాసిల్దార్‌ను కూడా మార్చి ఉంటే బాగుండేదని ప్రజలు భావించినట్లు తెలిపారు.షెడ్యూల్ ప్రాంతమైన చర్లలో గ్రావెల్, మట్టి, ఇసుక అక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని, అలాగే ఎల్‌టీఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములపై అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయాలపై ఆదివాసి సంఘాలు ఫిర్యాదులు చేసినా నెలలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.మండల మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ తహసీల్దార్ వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. తహశీల్దార్ కళ్ల ముందే చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నప్పటికీ స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలకు, ప్రజా సంఘాలకు జవాబుదారితనం లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.గతంలో పనిచేసిన తహసీల్దార్ వీరెల్లి నాగేశ్వరరావు కాలంలో అక్రమాలపై కఠిన చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం మాత్రం రాత్రింబవళ్లు అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన చట్టాల అమలు నిర్లక్ష్యం అవుతోందని, జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకుని బాధ్యతగల తహసీల్దార్‌ను నియమించాలని కోరారు.

# తెలంగాణలో వాలంటీర్ల వ్యవస్థ..



హైదరాబాద్:లోకల్ గైడ్ : రాష్ట్రంలో భూసారాన్ని కాపాడేందుకు భూసార ఆరోగ్య వాలంటీర్లు ( సాయిల్ హెల్త్ వాలంటీర్లు )ను నియమించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30 వేల మంది ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లను నియమిస్తామని.. ఇందులో భాగంగానే తొలి విడతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ (ఇక్రిశాట్), తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ వాలంటీర్లకు శిక్షణ ఇస్తోంది.తెలంగాణలో రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సేంద్రియ ఎరువులను వాడటాన్ని పెంచాలని సూచించారు. పంట కోసిన తర్వాత వాటి అవశేషాలను పొలాల్లోనే తగలబెట్టకుండా.. ఎరువులుగా ఉపయోగించాలని రైతులకు మంత్రి తుమ్మల సూచించారు.

## చందానగర్ డివిజన్‌లో కొత్త లింక్
## రోడ్డు పనులను పరిశీలించిన..చైర్మన్ ఆరెకపూడి గాంధీ

-ఎన్ హెచ్ 65, శ్రీదేవి థియేటర్-అమీన్‌పూర్ వరకు రూ.45 కోట్లతో రోడ్డు విస్తరణ

త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు గాంధీ ఆదేశాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలో జాతీయ రహదారి (ఎన్ హెచ్ 65) భేల్ కల్వర్టు నుండి నాల మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డు వరకు చేపట్టబోయే నూతన లింక్ రోడ్డు పనులను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..ఈ లింక్ రోడ్డు నిర్మాణం ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుందని తెలిపారు. పనుల ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేసి వెంటనే ప్రారంభించి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారి (ఎన్ హెచ్ 65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్‌పూర్ వరకు రూ.45 కోట్ల అంచనాతో 2.7 కిలోమీటర్ల పొడవులో 4 లేన్ ప్రధాన రహదారి, 2 లేన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. పనులలో ఆలస్యం చేయకుండా వేగం పెంచి, పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. రోడ్డు విస్తరణ వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని, చుట్టుపక్కల కాలనీల ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక ఫ్లై ఓవర్లు, అండర్‌బ్రిడ్జిలు, లింక్ రోడ్లు పూర్తి చేశామని గాంధీ తెలిపారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితులలో కూడా అధికారులు, ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగించడం గర్వకారణమని అన్నారు. ప్రజల ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా పరిష్కరించే దిశగా మరిన్ని ప్రత్యామ్నాయ రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి చేపడతామని గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ప్రాజెక్ట్స్ అధికారులు డిఈ శిరీష, నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రింకింగ్ వాటర్ మానిటరింగ్ సెల్ ను
## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని రూమ్ నెం. 25లో ఏర్పాటు చేసిన డ్రింకింగ్ వాటర్ మానిటరింగ్ సెల్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తిన పక్షంలో ప్రజలు వెంటనే స్పందించేందుకు ఈ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సెల్‌కు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్ 9908712421 ను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉన్న యెడల ప్రజలు ఈ నంబర్‌కు సంప్రదించి తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు.ఈ మానిటరింగ్ సెల్ తేది :07.04.2026 నుండి తేది : 30.06.2026 వరకు పని చేస్తుందని, ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని త్రాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఇందులో ఇండస్ట్రీ ఆఫీసర్ లాలు, ంషె కార్పొరేషన్ వెంకటశ్వర్లు, ఎశ్రీజాశీ శ్రీనివాస్, మెప్మా శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పొలం బాటలో విద్యుత్ అధికారు

విద్యుత్ అధికారుల రైతు "పొలం బాట కార్యక్రమంతో రైతులకు చేరువ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి



లోకల్ గైడ్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా, విద్యుత్ అధికారులు నేరుగా రైతుల పంట పొలాలకు వెళ్లి వారితో మమేకమై వారి విద్యుత్ సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే రైతు "పొలం బాట కార్యక్రమం అని రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి పేర్కొన్నారు . మంగళవారం రాజన్న సిరిసిల్లలోని వివిధ ప్రాంతాలలో రైతు "పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు . సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి సిరిసిల్ల టౌన్ 2 సెక్షన్ లోని సిబ్బంది తో కలసి పెద్దూరు గ్రామంలో రైతు "పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు . అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారికి విద్యుత్ పట్ల అవగాహన కల్పించి జాగ్రత్తలు వివరించారు. రైతు , గృహ, వ్యాపార వేత్తలకు పరిశ్రమలకు కొత్త సర్వీసుల మంజూరు కొరకు అవినీతిరహిత పారదర్శకంగా ఏకీకృత సర్వీస్ లైన్ చార్జీల (ఖూూజ) విధానాన్ని తీసుకు వచ్చామని తెలిపారు . రైతులకు మరింత లాభం చేకూరేల ఉదాహరణకి ఒకరైతు కి 5ఎజూ (3.73 ఎఉ) కు ఒక కిలోవాట్ కు కేవలం రూపాయలు 1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని అన్నారు . (ఓ ఆర్సీ వసులు అవసరం లేదు) కొత్త సర్వీసుల ధరఖాస్తు కొరకు మీ సమీపంలోని మీ-సేవలో కాని, టీజీఎస్పీడీసియల్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోగలరని కోరారు . విద్యుత్ సేవలు ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో ప్రజలకు సులువైన పద్ధతి : కొత్త విద్యుత్ కనెక్షన్ మంజూరు, వినియోగదారుల పేరు మార్పు, విద్యుత్ బిల్లుల చెల్లింపు వంటి సేవలను ఇప్పటి నుంచి ఏ మీ- సేవ కేంద్రంలో అయినా సునాయాసంగా పొందవచ్చని తెలిపారు .పవర్ లూమ్స్ యజమానులకు, ఇప్పటివరకు అమలులో ఉన్న క్యాటగిరి బిల్లింగ్‌ను సవరించి, క్యాటగిరి×వాూ క్రింద బిల్లులను ఇప్పటి వరకు 51 బిల్లులను సవరించి అందజేసినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్థంబాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు వంటి సమస్యలను ప్రాధాన్యంగా గుర్తించి తక్షణమే సరిచేస్తున్నామని రైతులకు హామీ ఇచ్చారు.వేములవాడ చందుర్తి సెక్షన్ లో , గంభీరావ్ పేట మండలం మల్లారెడ్డి పేట గ్రామంలో , బోయినపల్లి గ్రామంలో , వేములవాడ పట్టణంలో రైతు "పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడతూ వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా విద్యుత్ పనులు చేయకూడదని, ఏ సమస్య ఉన్నా వెంటనే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం తమ ప్రధాన కర్తవ్యమని, ఆ దిశగా ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలి

టైమ్ టేబుల్ ప్రకారం చదవాలికలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ



లోకల్ గైడ్ తెలంగాణ:రాజన్న సిరిసిల్ల జిల్లా,ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు.అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.



అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులం దరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ
# పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ



లోకల్ గైడ్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల కోడెలను అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, కోడెలను సంరక్షించి.. సాగు పనులకు వినియోగి ంచుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు మంగళవారం కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.ప్రభుత్వ విప్, కలెక్టర్ కు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను అధికారులు తనిఖీ చేస్తుండగా, ప్రభుత్వ విప్, కలెక్టర్ పరిశీలించి.. రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పరిధిలో అధునాతన సౌకర్యాలతో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కోడెలను రైతులు సంరక్షించాలని సూచించారు.

### అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ

కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు ఆన్లైన్ లో దరఖాస్తులను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీ చేసిన తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాలకు చెందిన 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అర్హులైన రైతులకు కోడెల పంపిణీ నిరంతరం చేస్తామని తెలిపారు.కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. వాటిని ఎల్లప్పుడూ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. గోశాలలో కోడెల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని, గడ్డి, నీరు, అందిస్తున్నామని, దాదాపు 8 కూలర్లు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. అలాగే జిల్లా పశు వైద్యాధికారి, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడు నీ కలిసిన నాగురావు నామాజీ



నారాయణపేట ఏప్రిల్ 7 ( లోకల్ గైడ్ ): :భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుని మంగళ వారం బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి, మాజీ మున్సిపల్ చైర్మన్ లాలితబాయి నామాజీ సోదరుడు ప్రకాష్ తో కలిసి హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. వెంకయ్యనాయుడు చాలారోజుల తరువాత కలవడంతో చాలా ఆనందం వ్యక్తం చేశారు. అలాగే వారు పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

## మైనర్ బాలిక వేధింపుల కేసులో పాత నేరస్థుడు అరెస్ట్

సిద్దిపేట టూ టౌన్ పోలీసుల కఠిన చర్య




సిద్దిపేట జిల్లా ప్రతినిధి( లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 07:సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ, సాక్షులను బెదిరిస్తున్న పాత నేరస్థుడు బర్మా వెంకటేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సిద్దిపేట హనుమాన్ నగర్‌కు చెందిన బర్మా వెంకటేష్ (తండ్రి: పర్వతాలు) గతంలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒక మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని ఆమెను వేధించాడు. ఈ ఘటనపై బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదై నిందితుడు జైలుకు కూడా వెళ్లి వచ్చాడు.అయితే జైలు నుండి విడుదలైన తర్వాత కూడా అతని ప్రవర్తనలో మార్పు లేకుండా, బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా ద్వారా ఆమె స్నేహితులకు పంపడం ప్రారంభించాడు. అంతేకాకుండా, తనపై నమోదైన కేసులోని సాక్షులను భయపెట్టేలా బెదిరింపులకు పాల్పడ్డాడు.ఈ నేపథ్యంలో బాధితురాలి తండ్రి మళ్లీ ఫిర్యాదు చేయగా, సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. ఉపేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.సోషల్ మీడియా వేదికగా మహిళలు, ముఖ్యంగా మైనర్ బాలికలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ హెచ్చరించారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సేకరించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు ఐడీఓసీలో శిక్షణ




రాజన్న సిరిసిల్ల జిల్లా:లోకల్ గైడ్ తెలంగాణ,:రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ ఇవ్వగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,389, కామన్ రకానికి క్వింటాలుకు రూ.2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆధ్వర్యంలో జిల్లాలో



ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ డీఎం నర్సింహారెడ్డి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనందుకు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 7 .(లోకల్ గైడ్) ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం అయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లతో కలిసి నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవుని బండ, పేర్క కొండారం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా పేర్క కొండారం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును , 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎస్ సి కమ్యూనిటీ హాల్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పోటీని తట్టుకొని నిలబడేందుకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సంపాదించాలని, విద్యార్థులకు తలెత్తే సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా అలాగే గూగుల్ ద్వారా నివృత్తి చేసుకోవాలని , అందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అవసరమైన పనులను చేసేందుకు కృషి చేయాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందేలా చూడాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెద్ల లాంటివని, వాటి ఫలితాలు నిరుపేదలకు అందినప్పుడే అవి సద్వినియోగం అవుతాయని అన్నారు .ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, వాటన్నిటిని ఉపయోగించుకోవాలని కోరారు. బాలవికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందించడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రానున్నందున, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని, ప్రపంచాన్ని జయించే విధంగా ప్రపంచం వైపు అడుగులు వేయాలని కోరారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్ ,సర్పంచ్ నాగలక్ష్మి ,ఎంఈఓ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ,తహసిల్దార్, ఎంపీడీవో ,తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాలు అట్టడుగు ప్రజలకు చేరవలసిన అవసరం ఉంది భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 7 .(లోకల్ గైడ్). ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాల ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం అయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్లతో కలిసి నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, బైరవుని బండలో బైరవుని బండ నుండి నక్కలపల్లి వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘ బంధ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నదని, ఈ ఇండ్లు పేద వర్గాలకు అందాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా అమలు చేస్తున్న





పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలు కింది స్థాయికి వెళ్లినప్పుడే అర్థమంతమవుతాయని అన్నారు. ముఖ్యమైన పనులకు మాత్రమే నిధులు వెచ్చించి పూర్తిచేసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాలిగౌరారం మండలం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మండలాభివృద్ధికి సహకరించాలని ఆయన జిల్లా కలెక్టర్ తో కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రణాళిక 99 రోజుల రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అందులో భాగంగా భైరవుని బండలో పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పుడే గ్రామం అభివృద్ధి అవుతుందని, ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. ఇడుపులపాడు ,జూల వారిగూడెం ,శాలిగౌరవరం నుండి వంగమర్తి వరకు పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణాలను పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కోరారు. అలాగే నియోజకవర్గంలో చిన్నచిన్న డొంక రోడ్లు ఉన్నాయని వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందిగా ఉన్నాయని, అందువల్ల డిఎంఎఫ్ టి కింద ఈ రోడ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న వ్యవసాయ పనిముట్ల గురించి వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేయాలని, ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రెండో విడత కూడా అర్హులైన వారికి ఇద్దరమ్మ ఇండ్లు వస్తాయని, ప్రజలు వారి పిల్లలని బాగా చదివించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లతోపాటు, రైతు భరోసా ,రైతుల సంక్షేమం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు. ఈ నెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవం కింద ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ప్రధానాస్పత్రిలో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అక్కడ వైద్య చికిత్సలు పొందాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫిర్యాదారుల ఇంటి వద్దనే ఎఫ్ఐఆర్ నమోదు....

ఎస్పీ నితికా పంత్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో ప్రజలకు వేగవంతంగా,పారదర్శకంగా పోలీస్ సేవలను అందించేందుకు ఫిర్యాదు దారుల ఇంటి వద్దనే ఎఫ్ఐఆర్ నమోదు విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.హత్యాయత్నం,అత్యాచార యత్నం, దోపిడీ,చోరీ,మహిళలు,చిన్నారులపై నేరాలు,తీవ్రస్థాయి రోడ్డు ప్రమాదాలు,పోక్సో కేసులు,ఎస్సీ,ఎస్టీ కేసులు, బాల్యవివాహాలు,ర్యాగింగ్ వంటి ఘటనల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా వారు ఉన్న ప్రదేశానికే వెళ్లి పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని తెలిపారు.సంఘటన స్థలంలోనే కేసు నమోదు చేయడం వల్ల ఆధారాలు వేగంగా సేకరించడంతో పాటు నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని ఎస్పి పేర్కొన్నారు.ఈ సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలు,మహిళలు,వృద్ధులకు ఎంతో ఉపయోగకరమని,అదేవిధంగా బాధితులకు తక్షణ సహాయం అందించడానికి దోహదపడుతుంది అని తెలిపారు.బాదితులు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని,డయల్ 100ద్వారా సమాచారం అందిస్తే పోలీసులు మీ వద్దకే చేరుకుని సేవలు అందిస్తారని ఎస్పీ పేర్కొన్నారు.తెలంగాణ పోలీస్ శాఖ ప్రజల భద్రత,సౌకర్యం కోసం ఇలాంటి వినూత్న సేవలను మరింతగా అమలు చేయడానికి కట్టుబడి ఉందని ఎస్పీ తెలిపారు.



### కౌటాలలో ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు...

కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలో గుడ్లబోరి గ్రామానికి చెందిన ఓ మహిళ తన ఇద్దరు కుమార్తెలపై అల్లుడు టెస్టర్ తో దాడి చేసిన ఘటనలో సోమవారం రాత్రి 8గంటలకు డయల్100కు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న బ్లూకోల్ట్ సిబ్బంది రమేష్,రాకేష్ లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఎస్ హెచ్ జి చంద్రశేఖర్‌కు సమాచారం ఇచ్చారు.అనంతరం ఆయన సంఘటన స్థలానికి చేరుకుని ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదు తీసుకొని సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి,అనంతరం అక్కడే పిర్యాదుదారులకు ఎఫ్ఐఆర్ కాని అందజేశారు.

## రబీధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు.

ధాన్యం సేకరణ పై సమస్యలు ఉంటే జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్

9963407064 కి తెలియచేయండి. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 7 . (లోకల్ గైడ్). రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎవరైనా రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక శాలిగౌరారం మండలం బైరవుని బండలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలుకుగాను 408 ధాన్యం కొనుగోలు కేంద్రాల లక్ష్యంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన గ్రేడ్ “ఏ” ధాన్యానికి క్వింటాలుకు 2389/ రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ కు 2369 /- రూపాయల మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేందుకుగాను తనతోపాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సంబంధిత తహసిల్దార్లు, పౌరసరఫరాల అధికారులు నిరంతరం ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.రబీ దాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లేదా ధాన్యం దిగుమతి చేసుకునే విషయంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ధాన్యం సేకరణ పై సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ధాన్యం లో తేమ లేకుండా, తాలు,తరుగు ఉండకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి తీసుకురావాలని కోరారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, టార్పాలిన్లు , తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధాన్యం మార్కెట్ కు వచ్చే అవకాశాలను బట్టి ఆయా ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం



జరుగుతున్నదని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు లేదా మిల్లర్ల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు .స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మండల అధికారులు, తదితరులు ఉన్నారు.

## జంక్షన్ల అభివృద్ధికి సహకరించండి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ పట్టణంలోని పలు జంక్షన్లైన అంబేద్కర్, రాంనగర్, గోకుల్ నగర్, వడ్డేపల్లి చర్చి ప్రాంతాల్లోని జంక్షన్ లను అభివృద్ధిపరిచేందుకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గోకుల్ నగర్ జంక్షన్ లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లు ఇరుకుగా ఉండడంవల్ల ప్రజల రవాణాకు అంతరాయం ఏర్పడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, తద్వారా అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హనుమకొండ బస్టాండ్ నుండి వడ్డేపల్లి చర్చి వరకు పోయే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలకు సంబంధించిన ప్రజలు జంక్షన్ల అభివృద్ధిలో సహకరించాలని, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు సహకరించి రోడ్డు వెడల్పు పనులకు ఆటంకం లేకుండా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధికి సుమారు 26 కోట్ల రూపాయల నిధులు మంజూరై ఉన్నాయని, ప్రజలు సహకరిస్తే అంబేద్కర్ జంక్షన్ నుండి వడ్డేపల్లి చర్చి జంక్షన్ వరకు రోడ్డును సెంట్రల్ లైటింగ్ సిస్టంతో సుందరంగా తయారు చేసేందుకు, ఇరువైపులా సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులను ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హనుమకొండ కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ యాదవ్, పల్లకొండ సతీష్, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే నాయిని..

(లోకల్ గైడ్ న్యూస్):వరద ప్రభావంతో కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధిత కుటుంబానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అండగా నిలిచారు. మంగళవారం రోజున 57వ డివిజన్ పరిధిలోని టీవీ టవర్ కాలనీలో నివసించే బాధిత కుటుంబాన్ని ఆయన స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు.గత నవంబర్ నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా జరిగిన వరదలో పాక శ్రీనివాస్ ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకు వెళ్లి,ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును ఈరోజు బాధిత కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. క్లిష్ట సమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ తహసిల్దార్ రవీందర్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు కాలనీ ప్రజలు ,అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల మహాధర్నా



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ,విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీవీఏఈ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మహా ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేంద్రాల నుంచి అన్మేనేడ్, ఆర్టిజన్, పీస్ వర్క్, కార్మికులు భారీగా తరలివచ్చారు.ఈ మహాధర్నాకు జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 327 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్, టీఆర్వీకేఎస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మాడ దేవేందర్ రెడ్డి, ఈశ్వర్ లాల్, బీఎంఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టిసన్, అన్మన్డ్, పీస్ వర్క్ కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. తక్షణమే యాజమాన్యం జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈనెల 8 నుండి సమ్మె చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 327 యూనియన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, టీఆర్వీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్రపాల్, ఎన్పీడీసీఎల్ సెక్రటరీ బండారి ప్రభాకర్, కోటి, సదయ్య, ఓదెలు, బీఎంఎస్ నాయకుడు రమణారెడ్డి,బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు రంగు సత్యనారాయణ, చంద్రమౌళి, 1104 యూనియన్ నాయకులు హరిహరచారి, సురేష్, జేఏసీ ట్రాన్స్కో రాష్ట్ర కన్వీనర్ కదికొండ వెంకటేష్, హనుమకొండ జిల్లా చైర్మన్ రాంబాబు, అన్మన్డ్ కార్మిక నాయకులు బిక్షపతి, ఎన్.రాంబాబు, పూర్ణచారి, వరుణ్, ప్రవీణ్, ట్రాన్స్కో చైర్మన్ శ్రీనాథ్, ఉమ్మడి జిల్లా ట్రా న్స్కో చైర్మన్ ఐలయ్య, కన్వీనర్ కొర్ర రాజన్న, కోకన్వీనర్లు సృజన, రాజేష్, ఎన్పీడీసీఎల్ నాయకులు శ్రీధర్, సాగర్, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గృహిణి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మహిళలు ఇంటి పనులతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి అని15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత పిలుపునిచ్చారు.వార్డులోని స్థానిక అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చిన్నారులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.ఇంట్లోని గృహిణీలు ప్రతిరోజు తమ కుటుంబ సభ్యుల బాగోగులు చూస్తు తమ ఇంటి పనిలో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తారని అలా కాకుండా మహిళలు తమ ఇంటి పనితో పాటు తమ ఆరోగ్య పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు.ప్రతి గృహిణి ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ జీవన విధానం ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ స్థానిక మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# రాయికల్ డబుల్ బి టి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రూ. 12 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

భూమి పూజ చేసి, జెసిబితో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రయాణికులకు ఇబ్బందులు

రామేశ్వరం భక్తులకు తప్పనున్న తిప్పలు



( లోకల్ గైడ్ షాద్ నగర్)నియోజకవర్గంలోని రాయికల్ నుంచి విట్యాల వరకు అత్యంత కీలకమైన రహదారి నిర్మాణానికి మోక్షం లభించింది. సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న 9 కిలోమీటర్ల బీటీ రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం భూమి పూజ నిర్వహించారు. రాయికల్ సర్పంచి జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయికల్ కమాన్ వద్ద వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ఎమ్మెల్యే స్వయంగా జెసిబితో పనులను ప్రారంభించారు.



### అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ 44 నుంచి రాయికల్, రామేశ్వరం, జోగామ్మగూడ, విట్యాల, కంసాన్ పల్లి, భీమారం తదితర గ్రామాలకు ఇది ప్రధాన రహదారి అని పేర్కొన్నారు. ప్రసిద్ధి గాంచిన రామేశ్వరం దేవాలయానికి వచ్చే వేలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు రహదారి సరిగ్గా లేక ఏళ్ల తరబడి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కేవలం 'దంపుడు ఉపన్యాసాల'కే పరిమితమైందని, అభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఈ రోడ్డు వేశారని, మళ్ళీ ఇప్పుడు తమ ప్రభుత్వంలోనే దీనికి మహర్దశ పట్టిందని ఆయన గుర్తు చేశారు.

### కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం..

ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. రహదారి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావడానికి కాంట్రాక్టర్లకు స్థానిక సర్పంచులు, నేతలు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, ఫరక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కంసాన్పల్లి మాజీ ఎంపిటిసి శేఖర్, రామేశ్వరం సర్పంచ్ మానస సురేష్, అన్నారం సర్పంచ్ లావణ్య రామకృష్ణ, కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్, ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, కంసాన్పల్లి సర్పంచ్ గీత యాదయ్య, మాజీ సర్పంచులు ఆశన్న గౌడ్, పాండు నాయక్, కృష్ణయ్య, రాజు నాయక్, రాములు గౌడ్, పెంటయ్య, శివ, రాఘవేందర్ గౌడ్, సంపత్, పార్టీ నాయకులు ముబారక్, సీతారాం, గోపీనాయక్, మైనార్టీ నాయకులు సమద్, రాయికల్, రామేశ్వరం, అన్నారం, విట్యాల, కంసాన్పల్లి, కడియాల కుంట తదితర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల ఋణాలలో అక్రమాల నిగ్గు తేల్చాలి
## విచారణ పేరుతో కాలయాపన సరికాదు
## అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

డ్వాక్రా మహిళల సమస్యలపై ఐద్వా సర్వే



ఖమ్మం జిల్లా,కారేపల్లి: లోకల్ గైడ్, ఏప్రిల్ 07 : సింగరేణి మండలం విజేత మండల మహిళా సమాఖ్య పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇచ్చిన ఋణాలలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి లు డిమాండ్ చేశారు. గ్రామాల్లో డ్వాక్రా మహిళల సమస్యలపై ఐద్వా మంగళవారం సర్వే నిర్వహించింది. డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్న మహిళలకు తెలియకుండానే స్త్రీనిధి, లింకేజీ రుణాలు రూ. లక్షలను విజేత మండల సమాఖ్య లోని వివిధ స్థాయి సిబ్బంది కాజేశారని సర్వేలో బాధిత మహిళలు తెల్పినట్లు ఐద్వా నేతలు తెలిపారు. మొట్లగూడెంలో వినాయక్, స్వరాజ్ గ్రూపులతో పాటు ఇతర గ్రామాలలోని గ్రూపులో గ్రామంతో సంబంధం లేనివారి పేర్లను చేర్పించి, గ్రామ దీపిక(బుక్ కీపర్), వెలుగు సీసీ, సిబ్బంది, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ లక్షల రూపాయల అవినీతి పాల్పడ్డట్టు తమ సర్వేలో మహిళలు తెలిపారన్నారు. ఋణాలతో సంబంధం లేని మహిళల పేర్లతో బ్యాంకులో బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసి వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అక్రమాలపై ఉన్నత అధికారులు విచారణ పేరుతో ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం తప్ప సమస్య పరిష్కారం కావటం లేదని వారు ఆరోపించారు. సింగరేణి మండలంలో మహిళ స్వయం సహాయక సంఘాల రుణాలలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవటంలో జాప్యం జరుగుతుందని ఇది సహించరానిదని ఐద్వా నేతలు అన్నారు. తప్పుడు గ్రూపును తయారు చేయడం, గ్రామానికి సంబంధం లేని సభ్యులను గ్రూపులో ఉంచటం, గ్రామ సమాఖ్య సభ్యులకు తెలియకుండా తీర్మానాలను చేయడం లాంటి అక్రమచర్యలు స్పష్టంగా కనపడుతున్నా విచారణ, రికవరీలు పేరుతో అక్రమార్కులపై చర్యలకు కాలయాపన చేయడం సరికాదన్నారు. జిల్లా పిడి, ఇతర జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమాలను అరికట్టాలన్నారు. ఐద్వా చేపట్టిన సర్వేలో మండల వ్యాప్తంగా వెలుగులోకి వచ్చిన అంశాలపై బాధిత మహిళలను సమీకరించి ఆందోళన చేస్తామని ఐద్వా నేతలు హెచ్చరించారు.

# : "ఆర్ఐ" లేక స్తంభించిన రెవెన్యూ సేవలు.
## - ధ్రువీకరణ పత్రాల కోసం గంటల తరబడి పడిగాపులు.

– ఆర్ఐ పోస్టును వెంటనే భర్త చేయాలని మండల ప్రజల డిమాండ్.




లోకల్ గైడ్/ తాండూర్: రెవెన్యూ వ్యవస్థకు మూల స్తంభం ఆర్ఐ.గత 20 రోజుల నుండి పెద్దేముల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ( ఆర్ఐ) లేక వివిధ సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. గతంలో పెద్దేముల్ ఆర్ఐగా విధులు నిర్వహించిన "రిచర్డ్ సైమన్" గత మార్చి నెల 17న ఓ రైతు దగ్గర నుంచి రూ.15 వేల లంచం తీసుకొని ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం విధితమే.నాటి నుంచి రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) పోస్టు ఖాళీగా ఉండటంతో ప్రజా సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా భూములకు సంబంధించిన అన్ని కీలక పనుల్లో ఆర్ఐ పాత్ర కీలకమైంది. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు భూ రికార్డుల నిర్వహణ, పహాణీలు, కులం,ఆదాయ ధృవపత్రాలు, పాస్‌బుక్ మార్పులు, సర్వేలు వంటి పనులు ఆర్ఐ పర్యవేక్షణలోనే జరుగుతాయి.ఆర్ఐ లేకపోవడంతో పై సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. తద్వారా భూ వివాదాలు పరిష్కరించడంలో, సరిహద్దులు నిర్ణయించడంలో, రైతుల పాస్‌బుక్ సమస్యలు పరిష్కరించడంలో ఆలస్యం జరుగుతోంది. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు... కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు లబ్ధిదారులకు అమలు కావాలంటే క్షేత్రస్థాయిలో ఆర్ఐ పంచనామ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆర్ఐ లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలురోజూ కార్యాలయానికి వచ్చి వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక చిన్న పని కోసం కూడా వారాల తరబడి వేచి చూడాల్సి వస్తోందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఆర్ఐని నియమించి సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు, రైతులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# జనహిత అన్నపూర్ణ ఆద్వర్యంలో అన్నదానం




బెల్లంపల్లి (లోకల్ గైడ్)జనహిత సేవా సమితి జనహిత అన్నపూర్ణ ఆద్వర్యంలో 399వ సారి బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా వద్ద పేరపల్లి ఉదయ్ కుమార్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు యాచకులు, నిరుపేదలు,కూలీలు ,చిరువ్యాపారులు,బాటసారులకు ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి దాతలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతానికి మరింత మంది దాతలు ముందుకు రావాలని,సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు,జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న,సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్,కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య గౌడ్,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కుల నిర్మూలన కోసం నడుం బిగించాలి.
## - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య.

- ఏప్రిల్ 22 న జిల్లా స్థాయి కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు.




లోకల్ గైడ్/తాండూర్: కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని వికారాబాద్ జిల్లా కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పేర్కొన్నారు.మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ మహిపాల్ హాజరై మాట్లాడారు.78 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఇప్పటికీ ప్రజల మధ్య కులమత బేధాలు కొనసాగడం విచారకరమని అన్నారు. కుల పరమైన అవమానాలు ఇక కొనసాగవద్దని,సాటి మనుషులంతా సమానమనే అని తెలిపారు.ఇందుకోసం ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కొనసాగిస్తూ కుల రహిత సాంస్కృతిక, ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలన్నారు.కుల రహిత సమాజాన్ని భారత రాజ్యాంగమే చెప్పిందని, అయిన కుల వివక్ష పాటిస్తున్నారని అన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని కులం మన దేశంలో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ కులాల వారిగా పండుగలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.కుల రహిత సమాజం ద్వారా మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.కులరహిత ఉత్సవాలలో జానపద కళాకారులు డప్పు కళాకారులు, వివిధ కళాకారులూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఆనంద్ కుమార్,కెవిపిఎస్ యాలాల మండల ఇంచార్జ్ నెత్తి నర్సింలు,కెవిపిఎస్ బషీరాబాద్ మండల ఇన్చార్జి ఎర్ల సురేష్,కెవిపిఎస్ పెద్దేముల్ ఇన్చార్జ్ కోళ్ల గోపాల్, కెవిపిఎస్ తాండూరు మండలం ఇన్చార్జి బూరుగుపల్లి మొగలప్ప,కెవిపిఎస్ నాయకులు మల్లేశం, సతీష్ కుమార్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు బలరాం, ఉపాధ్యక్షులు రవి, విజయ్ కుమార్,డి నర్సింలు,పల్లె శ్రీనివాస్ దితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదానికి చెక్.






లోకల్ గైడ్/తాండూర్: విద్యుత్ తీగలు పూర్తిగా నేలమట్టమై ప్రమాదకరంగా మారాయి. మంగళవారం విద్యుత్ అధికారులు నేలమట్టమైన విద్యుత్ తీగలను పైకి గట్టి సమస్యను పరిష్కరించారు.కాగా పెద్దేముల్ మండల కేంద్రంలోని కోటపల్లి రోడ్డు మార్గంలో గల "ఇడమ్మ గుడి" పక్కన విద్యుత్తు తీగలు పూర్తిగా క్రిందకు జారాయి. దీంతో ఏ క్షణంలో ఏమవుతుందో నని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం లోకల్ గైడ్ తెలంగాణ దిన పత్రికలో "కళ్ళముందే ప్రమాదం నిద్రలో విద్యుత్ శాఖ అధికారులు" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు తీగలను స్తంభం సహాయంతో పైకి కట్టారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు... విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై ప్రయాణికుల ఆగ్రహం.




లోకల్ గైడ్/బంట్వారం మండల పరిధిలోని తొర్మమిడిబంట్వారం మార్గంలో ఉదయం 5:40 గంటలకు హైదరాబాద్‌కు వెళ్లే వికారాబాద్ డిపో బస్సు (ο+340062) డ్రైవర్ భీమారావు వ్యవహారంపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమారావు అన్నే డ్రైవర్ బస్టాప్‌ల వద్ద సక్రమంగా బస్సు ఆపకపోవడంతో పాటు, ఎక్కడపడితే అక్కడ ఆపనని చెప్పుతూ ప్రయాణికులతో వాగ్వాదాలకు దిగుతున్నాడని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ముఖ్యంగా మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఈ విషయంపై వికారాబాద్ డిపో మేనేజర్ వెంటనే స్పందించి, డ్రైవర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
## - వ్యక్తిగత పాస్వర్డ్‌లు, ఓటీపీలు ఎవరికీ చెప్పొద్దు.

- పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్.



లోకల్ గైడ్/తాండూర్: ప్రస్తుతం డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.మంగళవారం సైబర్ నేరగాళ్ల మోసాలకు సంబంధించి పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు.తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ లేదా సందేశాల ద్వారా వ్యక్తిగత సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన పాస్వర్డ్‌లు, ఓటీపీలు వంటి వివరాలు ఇతరులతో పంచుకుంటే ఆర్థిక నష్టం కలగవచ్చని తెలిపారు.ఇటీవల సైబర్ నేరగాళ్లు బ్యాంకు అధికారులు లేదా ఇతర అధికారుల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ముఖ్యంగా ప్రజలు తమ మొబైల్ ఫోన్లలో సురక్షితమైన యాప్‌లను మాత్రమే ఉపయోగించాలి, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండాలని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన పెంచుకుంటేనే ఈ రకమైన నేరాలను తగ్గించవచ్చని ఎస్సై ప్రశాంత్ వర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ జగన్,ముంతాజ్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...
## సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలా చేస్తా...
## మళ్లీ ఓట్లకు వచ్చేలోగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తా...



సుల్తానాబాద్ ,ఏప్రిల్.07..(లోకల్ గైడ్)సుల్తానాబాద్ పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో మంగళవారం రోజున ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన10 వ వార్డు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ...తదుపరి గర్రెపల్లి పిహెచ్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని, లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు.



### ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...

రైతు బీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి బీమా సదుపాయాన్ని కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇట్టి పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దినోత్సవం అయినటువంటి జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభిస్తారని చెప్పారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ప్రభుత్వ బడులలో చదివి విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సమకూర్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు అంటే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల నాటికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతానని, ప్రజల ఆశీస్సులతో తాను ఆ ధీమా తో పనిచేస్తున్నట్టు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలాగా తయారు చేస్తానని చెప్పారు. ఇప్పటికే సుద్దాల పట్టణంలో కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ, ఆధునికరణ చేసి అందంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఆధునికరించిన బీటీ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను త్వరలోనే ప్రారంభిస్తానని చెప్పారు. మరి కొద్ది రోజుల్లో అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్టు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణంలో చాలామంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు పనులు ప్రారంభించలేదని, ఈ దిశగా అధికారులు అవసరమైన ప్రయత్నాలు చేయటం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంటనే రివ్యూ చేయాలని ఆదేశించారు.

# జడ్చర్ల రూరల్ సీఐగా కే.మహేష్ బాధ్యతల స్వీకారం
## నాగార్జున గౌడ్ సీసీఎస్‌కు బదిలీ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబాటు



మిడ్జిల్ ఏప్రిల్ 7(లోకల్ గైడ్ ):మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా కే.మహేష్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తన సేవా వివరాలు, గత అనుభవాలను జిల్లా ఎస్పీ గారికి వివరించారు.ఇంతకుముందు జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన నాగార్జున గౌడ్ గారిని పరిపాలనా కారణాలతో మహబూబ్‌నగర్ సీసీఎస్ (జతీఅఎవ ఖఅఆ జతీఅఎఅఖ్రీ ఎతీఖఎఎఅఅస్త్ర ూఎర్వఎ) విభాగానికి బదిలీ చేయడం జరిగినది. ఆయన సేవలను అధికారులు ప్రశంసిస్తూ, కొత్త బాధ్యతల్లో కూడా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.కే.మహేష్ గారు 2012 బ్యాచ్‌కు చెందిన పోలీస్ అధికారి. సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో సబ్ ఇన్స్పెక్టర్గా సేవలు అందించి ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారు. 2023 సంవత్సరంలో ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందిన అనంతరం సూర్యాపేట ఎస్‌బీఐ మరియు కొల్లాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించి విశేష అనుభవాన్ని సంపాదించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం వంటి అంశాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారు కే.మహేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జడ్చర్ల రూరల్ పరిధిలో శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించాలని, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వేగంగా పరిష్కరించాలని, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలని సూచనలు చేశారు.కే.మహేష్ గారు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జడ్చర్ల రూరల్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, నేరాలను అరికట్టడం, యువతను చట్ట విరుద్ధ కార్యకలాపాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
బుధవారం -08-ఏప్రిల్-2026

# వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కొయ్యూరు పీహెచ్‌సీలో అవగాహన ర్యాలీ

### బెస్ట్ ఎంప్లాయిూ - బెస్ట్ ఆశా కార్యకర్త కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న బీ గోపి, గంధం విజయలక్ష్మి




కొత్తగూడెం/చర్ల : లోకల్ గైడ్ :వరల్డ్ హెల్త్ డే సందర్భంగా చర్ల కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ముఖ్యంగా 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయడం, నడక అలవాటు చేసుకోవడం ద్వారా అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. మద్యం సేవించడం, పొగాకు నమలడం, సిగరెట్ తాగడం వంటి చెడు అలవాట్లు అనేక వ్యాధులకు కారణమవుతాయని, ఇవి అవయవాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాపాయం కలిగిస్తాయని హెచ్చరించారు. అందువల్ల మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ వంటి వ్యాధులను నివారించేందుకు దోమతెరలు వాడాలని తెలిపారు.టీ-హబ్ ద్వారా నిర్వహించే రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, 30 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సాధారణ పరీక్షలు, మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కోరారు.బెస్ట్ ఎంప్లాయిూ - బెస్ట్ ఆశా కార్యకర్త కలెక్టర్ చేతుల మీదు గా అవార్డులు అందుకున్న బీ గోపి, గంధం విజయలక్ష్మిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ బీ గోపి, ఆశా కార్యకర్త గంధం విజయలక్ష్మి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'బెస్ట్ ఎంప్లాయిూ', 'బెస్ట్ ఆశా కార్యకర్త' అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ఈ అవార్డులు మన పీహెచ్‌సీకి రావడం గర్వకారణమని అన్నారు. టీ-హబ్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ముందంజలో ఉండటానికి గోపి చేసిన సేవలను ప్రశంసించారు. అలాగే ఆశా కార్యకర్త గంధం విజయలక్ష్మి అధిక జనాభా ఉన్న ప్రాంతాన్ని కవర్ చేయడం, గర్భిణీల నమోదు, టీకాల అమలు, టీబీ కేసుల ఫాలోఅప్, గౌట్ డెలివరీ మోటివేషన్ వంటి సేవల్లో చురుకుగా పనిచేసి ఈ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి అవార్డు గ్రహీతలను అభినందించారు.



# ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



లోకల్ గైడ్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 వ తేదీన నిర్వహించబోయే కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆవిష్కరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 10 వ తేదీన ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు యోగా అవగాహన శిబిరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, అనంతరం అంబేద్కర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9.30 నుండి ఆయుష్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగం జిల్లా ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డా.శశిప్రభ, మెడికల్ ఆఫీసర్ డా.కృష్ణవేణి, యోగా ట్రైనర్లు శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏసీబీ అధికారులు దాడులు.


### లక్షా రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసిబి పట్టుబడ్డ అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ) రాజేంద్ర నగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో అసోసియేట్ డీన్ గా విధులు నిర్వహించే మంతటి గోవర్ధన్ లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు . ఈ మధ్యకాలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అవినీతి అధికారులు వివిధ కార్యకలాపాల్లో లంచాలు పుచ్చుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్నారు. ఇదే క్రమంలో మంగళవారం రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఫెర్టిలైజర్ లైసెన్స్ మంజూరు చేయిస్తానంటూ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్‌ను ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు, ఫెర్టిలైజర్ లైసెన్స్ ఇవ్వడానికి అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్ మొత్తం రూ.1 లక్ష 25 వేల లంచం డిమాండ్ చేసినట్లు హైదరాబాద్ రేంజ్ ఏసిబి డిఎస్పి గంగసాని శ్రీధర్ తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇప్పటికే బాధితుడు రూ.25 వేలను యూపీఐ ద్వారా గోవర్ధన్ కు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన రూ.1 లక్ష కోసం గోవర్ధన్ పలుమార్లు బాధితుడికి ఫోన్ చేసి ఒత్తిడి తెచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం బాధితుడు లక్ష రూపాయలను గోవర్ధన్ లంచం గా ఇస్తుండగా అధికారులు అతన్ని పట్టుకుని అరెస్ట్ చేశారు.పట్టుబడ్డ గోవర్ధన్‌ను అధికారులు ప్రస్తుతం విచారిస్తున్నారు. మరోవైపు ఎల్బీనగర్‌లోని అతని నివాసంలో కూడా ఏసీబీ సోదాలు చేస్తున్నారు. ఈ దాడుల్లో పలు కీలక పత్రాలు, నగదు లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ మీడియా తో మాట్లాడుతూ, ఫర్టిలైజర్ లైసెన్స్ ఇప్పిస్తానని లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా మంతటి గోవర్ధన్ ని అధికారిని పట్టుకున్నామని తెలిపారు. గోవర్ధన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సేవల కోసం ఏ అధికారి అయినా సరే లంచాలు డిమాండ్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గోవర్ధన్ తీసుకునే లంచం విషయం అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఏమాత్రం సంబంధం లేదన్నారు. తనకు పరిచయమున్న కంపెనీలతో మాట్లాడి బాధితుడికి ఫెర్టిలైజర్ లైసెన్స్ ఇప్పిస్తామని చెప్పినట్లు తేలిందన్నారు. ఈ ఘటనతో రాజేంద్రనగర్ ప్రాంతంలో కలకలం రేగింది.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి కావలసిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలి .

### జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 7. లోకల్ గైడ్: ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు .మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయ సముద్రం,అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్,మాద ఎడవల్లి, శివన్నగూడెం, డిండి, నక్కలగండి, ఏకేబియర్, పెండ్లిపాకల, చింతచెట్టు తండా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేస్తే వర్ష కాలం వచ్చే లోపు ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయవచ్చని రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు సమన్వయము చేసుకుంటూ భూ సేకరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. భూసేకరణ, పునరావాసం కల్పన,నష్ట పరిహారం చెల్లింపులలో ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలన్నారు . పునరావాస కేంద్రాలలో రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు లాంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని తెలిపారు.ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,ఇతర అధికారులు, ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు .

# మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి కలెక్టర్



వనపర్తి జిల్లా ఏప్రిల్ 7 (లోకల్ గైడ్) వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను సందర్శించి తనిఖీ చేశారు. మొదట పట్టణంలోని మర్రికుంట పాల కేంద్రం వెనుక నిర్మిస్తున్న నీటి ట్యాంకును పరిశీలించారు. ప్రస్తుతం వనపర్తి పట్టణంలో ఎన్ని నీటి ట్యాంకులు ఉన్నాయని వాటి సామర్థ్యం ఎంత అని కలెక్టర్ ఆరా తీశారు. పబ్లిక్ హెల్త్ డి ఈ స్పందిస్తూ ప్రస్తుతం వనపర్తి పట్టణంలో 6.5 ఎం ఎల్ డి సామర్థ్యంతో 30 వాటర్ ట్యాంకులు ఉన్నాయని చెప్పారు. ఇంకా పట్టణానికి అదనంగా 5.5 ఎం ఎల్ డి సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకులు అవసరం ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం అమృత్ పథకంలో భాగంగా 8 ట్యాంకులు మంజూరైనట్లు, వాటిలో 5 ట్యాంకుల పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతోపాటుగా మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పెద్దగూడెం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ సందర్శన వనపర్తి మండలం పెద్దగూడెం శివారులోని పెద్దగూడెం శివారులోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని కలెక్టర్ సందర్శించారు. కాలనీలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన సిసి రోడ్డు పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కాలనీలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులే ఉంటున్నారా లేదా తనిఖీ చేయమని తహసిల్దార్ కు సూచించారు. కాలనీవాసులు తాగునీరు సహా పలు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

### మామడ మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం పై నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ స్పష్టమైన వివరణ



నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 7 (లోకల్ గైడ్):మామడ మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తేదీ 06-04-2026 న, దండుగుల సాయిరాం (24 సంవత్సరాలు) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై మామడ గ్రామం నుండి దిమ్మదుర్తి గ్రామానికి వెళ్తున్న సమయంలో, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యి ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఫిర్యాదు అందింది.ఈ మేరకు మామడ పోలీసులు "డెత్ బై నెగ్లిజెన్స్" కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను ఒక మైనర్ నడిపిస్తున్నట్లు గుర్తించడం జరిగింది.దీంతో వెంటనే ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌తో పాటు వాహన యజమాని ఆలకుంట రామును పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.మైనర్‌కు వాహనం నడిపేందుకు అనుమతించినందుకు యజమానిపై కూడా సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేయబడింది. మోటార్ వెహికల్ యాక్ట్,ఇతర సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్,ఐపీఎస్ తెలిపారు.

# ఆదర్శ విద్యాలయంలో ఆంగ్ల ఫెస్ట్ ఘనంగా నిర్వహణ

### "ఇలాంటి ఫెస్ట్‌లు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి ఇవి మంచి వేదికలు"

### తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఆదర్శ విద్యాలయం కేశంపేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మరియు ఈఈఎల్ఎల్ (జు×జూతీవం౦అజవ జుఅస్త్రశ్రీఅంష్ట్ర ాఘఅస్త్రఋఞస్త్రవ ాఘఎ) వ్యవస్థాపకులు వెంకట్ పాల్గొన్న ఆంగ్ల ఫెస్ట్ కార్యక్రమాన్ని విద్యార్థుల ఉత్సాహం నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంలో స్కిట్స్, పాటలు మరియు నృత్య ప్రదర్శనలు అందించి అందరినీ ఆకట్టుకున్నారు. ఆంగ్ల



భాషలోనే నిర్వహించిన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విశాల మాట్లాడుతూ...



"ఇలాంటి ఫెస్ట్‌లు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి ఇవి మంచి వేదికలు" అని అన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం చివర్లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి అభినందించారు.ఈ ఆంగ్ల ఫెస్ట్ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ విజయవంతంగా ముగిసింది.

# వసతి గృహాల్లో వంద శాతం ప్రవేశాలు కల్పించాలి రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ ఆదేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 7 (లోకల్ గైడ్):జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల ప్రభుత్వ వసతి గృహాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ వంద శాతం ప్రవేశాలు కల్పించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లాలో పర్యటించి పలు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఇచ్చోడ, బజార్‌హత్నూర్ ప్రాంతాల్లోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలతో పాటు ఆదిలాబాద్‌లోని కళాశాల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని రికార్డులను, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. వసతి గృహాల్లో అందుతున్న భోజన సదుపాయాలు, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలను తక్షణమే సవరించాలని అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వసతి గృహ సంక్షేమ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. వసతి గృహాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి, విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించేలా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి రెండు నెలలకోసారి సమావేశం నిర్వహించి నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్ల సంఖ్యను పెంచాలని, వివిధ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి వివరాలను ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల సమీక్ష, ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, మ్యాన్యువల్ స్కావెంజర్స్ కమిటీ సమావేశాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఘూబొలు నారాయణ రెడ్డి, నర్సింగ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి విద్యార్థి మృతి....



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని లంబాడి తండా గ్రామ సమీపంలోని చెరువు వద్ద మంగళవారం స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందినట్లు తాళ్లగురిజాల ఎస్సై రామకృష్ణ తెలిపారు.పట్టణంలోనిషంషీర్ నగర్ కు చెందిన కొల్లూరి రాజేష్ 9వ తరగతి విద్యార్థి తన స్నేహితులు సాయి చరణ్,దేవయ్య,రామ్ చరణ్ లతో కలిసి లంబాడితండా గ్రామం వద్ద చెరువు దగ్గరకు ఆటల కోసం వెళ్లి స్నానం కోసం చెరువులో దిగిన రాజేష్ ప్రమాదవశాత్తు చెరువులో పడి ఈత రాక మునిగిపోయి చనిపోయాడు.మృతుని తండ్రి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# కమ్మర్లపల్లి లో విషాదం నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 07: నీటి తొట్టిలో పడి బాలిక మృతి చెందిన సంఘటన చిన్న కోడూరు మండల పరిధిలోని కమ్మర్లపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గవ్వల పద్మ రవి లకు ఇద్దరు ఆడపిల్లలు రవి జీవనోపాధి కోసం ముంబాయిలో పని చేస్తున్నాడు. తల్లి పద్మ ఇద్దరి కూతుళ్ళ తో కమ్మర్లపల్లె గ్రామంలో జీవనం కొనసాగిస్తుంది. ఈరోజు ఉదయం పాప ఆడుకుంటూ పోయి ఇంటి ముందు ఉన్న నీటి సంపులో పడిపోయింది. కొద్ది సమయం తర్వాత తల్లి స్నానం కోసం నీళ్లు తోడడానికి సంపు దగ్గరికి వెళ్ళగా అరున తేజ సంపులో శవమై కనిపించడంతో తల్లి బోరున విలపించింది. కమ్మర్లపల్లి గ్రామం చిన్నారి మృతితో శోకసముద్రంగా మారింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# భూసేకరణ పరిహారం పై తెర -ఎకరాకు 18.50 లక్షలు కోరుతున్న రైతులు

### ఎమ్మెల్యే చొరవతో చర్చలు వేగం




ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, ఏప్రిల్ 07 : రైల్వే డబుల్ లైన్ భూసేకరణలో రైతులకు గరిష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కోరారు. రైతులకు అన్యాయం జరగకుండా త్వరగా అవార్డు ఖరారు చేయాలని సూచించారు. సింగరేణి మండల పరిధిలో డోర్నకల్ నుంచి భద్రాచలం రోడ్ వరకు ప్రతిపాదించిన ప్రాజెక్టులో కోమట్లగూడెం గేట్, కారేపల్లి, కమలాపురం ప్రాంతాల రైతుల భూములు సేకరిస్తున్నారు. పరిహారం అంశంపై ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. రైతులు ఎకరాకు 19 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా అధికారులు 18 లక్షల వరకు ఇవ్వవచ్చని తెలిపారు. ఎకరాకు 18.50 లక్షలు ఇస్తేనే భూములు ఇస్తామని రైతులు తమ నిర్ణయాన్ని తెలియజేశారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ శ్రీజకు వినతిపత్రం సమర్పించారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ తీసుకుని కలెక్టర్‌తో మాట్లాడారు. గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ నేతృత్వంలో రైతులు జాయింట్ కలెక్టర్‌ను కలిశారు. మరోసారి సమావేశం నిర్వహించి అధికారికంగా పరిహారం ప్రకటించాలని కోరారు. కమలాపురానికి చెందిన కోటి అప్పారావు, పాండియా నాయక్, మహిళా రైతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చొరవతో పరిహారం పెంపుపై సానుకూల నిర్ణయం వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07 (లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,రామన్నపేట లోని డాక్టర్.ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాలలో ని రోగులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్.ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కోట్ల రూపాయలు ఉన్నా కూడా ఆరోగ్యం సరిగా లేనప్పుడు జీవితం వృధానే అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, బయటి ఆహార పదార్థములు ,జంక్ ఫుడ్స్, రోడ్లమీద తయారు చేసే వివిధ రకాలైన ఆహారాన్ని తిని అనారోగ్యం రాకుండా ఉండవలసిన బాధ్యత మనపైనే ఉందన్నారు. లిక్విడ్ టైప్ ఆహారం తీసుకోవడం అంటే జావా లాంటిది తేలికగా జీర్ణం కావడానికి కూరగాయలతో తిని ఆరోగ్యాన్ని సక్రమంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చల్ల పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ చల్ల అనేది ప్రీ ప్రొ ప్రయాబిటీకి గా ఉపయోగపడుతూ మన జీర్ణాశయంలో ఉన్నటువంటి చెడు బ్యాక్టీరియాలను చంపి మనములను ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడుతుంది. అందులో భాగంగానే ఈరోజు ఆయుర్వేదశాలలో ఉన్నటువంటి అడ్మిట్ అయిన పేషెంట్లకు అందరికీ కొద్దిగా నైనా ఆరోగ్యంగా ఉంచడంలో భాగంగా మా వంతుగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, సభ్యులు శైలజ, శ్రీనివాస్, నల్ల సత్యనారాయణ, డాక్టర్ హరి జ్యోతి, పులి రాజు ఆఫీస్ సూపర్డెంట్, త్రివేణి స్టాఫ్ నర్స్ మరి జూనియర్ వైద్యులందరూ పాల్గొన్నారు.

## కడియాల కుంట తండా పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ మరియు డిప్యూటీ సర్పంచ్ తావు సింగ్ నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా లోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకొని విద్యార్థులకు బోధిస్తూ తమ యొక్క బోధన స్థితిని తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా వివిధ పాత్రలు ఎంతో ఘనంగా పోషించారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉన్నత స్థాయికి ఎదగాలని బాగా చదువుకొని తమ యొక్క తల్లిదండ్రులకు మంచి గుర్తింపుని తీసుకురావాలని తమకు ఎలాంటి అవసరాలు ఉన్న తమ ఉపాధ్యాయుల ద్వారా తనను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ ఉపాధ్యాయులు సత్యం, సరిత మరియు అంగన్వాడి టీచర్ సుజాత మరియు వార్డు సభ్యులు తావు సింగ్ నాయక్, చాట్ పట రవీందర్ నాయక్, ప్రియాంక దేవేందర్ నాయక్, దేవి రవి నాయక్, నీలా భాస్కర్ నాయక్, గోపి నాయక్, జ్యోతి రాజు నాయక్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల దృష్ట్యా ఈనెల14న పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల14న ఉదయం 9గంటలకు జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి,9.30 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,10గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ,జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం,విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం,అలంకరణ,మరమ్మత్తుల నిర్వహణ,త్రాగునీటి ఏర్పాటు,అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ,వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరం నిర్వహణ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.అంబేద్కర్ జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు,ప్రజలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం....

మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ 23వ వార్డులో జరిగిన అగ్ని ప్రమాదం బాధితులను ఆదుకుంటామని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదానికి గురైన గొడుగుల విజయలక్ష్మి అనే మహిళకు చెందిన ఇంటిని మున్సిపల్ కమిషనర్ రెడ్డితో కలిసి చైర్ పర్సన్ మంగళవారం పరిశీలించారు.అనంతరం ఆమె ఎమ్మెల్యేతో ఫోన్ లో మాట్లాడి స్థానికంగా నెలకొన్న పరిస్థితిని వివరించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన పంచనామా పూర్తి చేసి ప్రభుత్వం నుండి అందే నష్టపరిహారం బాధిత కుటుంబానికి త్వరగా అందేలా చూడాలని ఆదేశించారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు.చైర్ పర్సన్ వెంట కౌన్సిలర్ లు జంగం కల్పన,శ్రావణ్,కాంగ్రెస్ నాయకులు కంకటి శ్రీనివాస్,మున్సిపల్,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మీసేవ నిర్వాహకుల ఆత్మీయ సమ్మేళనం






సిద్దిపేట జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ తెలంగాణ ఏప్రిల్ 07: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ మెరుగైన సేవలను అందిస్తున్న మీసేవ కేంద్రాల యూజర్ ఛార్జీల పెంపు నిర్వాహకులను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని మీసేవ నిర్వాహకులు చుక్క భరత్, ఎలుక నవీన్, అనంతారం నగేష్, మహేష్, దినేష్ తెలిపారు.ప్రభుత్వం మీసేవ యూజర్ ఛార్జీలను పెంచిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ బంకెట్ హాల్‌లో మీసేవ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మేనేజర్ కమటం ఆనంద్ కుమార్, టీజీటీఎస్ జిల్లా మేనేజర్ మారాఠి నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని మీసేవ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.జిల్లా మేనేజర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, మీసేవ నిర్వాహకులు గత పన్నెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కమీషన్ పెంపు కల నెరవేరిందని తెలిపారు. నిర్వాహకులు ప్రజలకు మరింత చేరువై మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అలాగే నిర్వాహకులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.మీసేవ నిర్వాహకులు ఆనంద్, జగన్, అనంతారం నగేష్, భరత్, నవీన్, దినేష్ మాట్లాడుతూ, మీసేవ నిర్వాహకులు ఎలాంటి పొరపాట్లు చేయకపోయినా ఇంటర్నెట్ సేవలలో జరిగిన తప్పులను తమపై మోపడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరపాట్ల అసలు కారణాలను వెలికి తీసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా మీసేవ నిర్వాహకుల కోసం వెల్ఫేర్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని, తమను గ్రూప్-4 ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత పన్నెండు సంవత్సరాలుగా పెరగని కమీషన్‌ను ప్రభుత్వం ఇప్పుడు పెంచినందుకు ఈఎస్డీ కమీషనర్ రవి కిరణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్, రఘు, శ్రీకాంత్, తిరుమల, సంగీత, రాధా, మమత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు

పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితం ఎవరూ డబ్బులు తీసుకోకూడదు

ఆసుపత్రిలో పరిశుభ్రత,

సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి

అవసరమైన పరికరాలు

, సిబ్బంది సమకూర్చి సేవలను విస్తరించాలి



పెద్దపల్లి, ఏప్రిల్ 07:(లోకల్ గైడ్)ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలని, ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ , రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోగికి సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ స్టాక్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రోగుల సౌకర్యాల కోసం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు, ఆసుపత్రి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, రోగులు మరియు వారి సహాయకుల కోసం అదనపు షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.సదారం శిబిరాన్ని ప్రత్యేక భవనానికి మార్చినట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా మెడికల్ బోర్డు తరలింపును కూడా సమగ్ర ప్రణాళికతో అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విభాగాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వైద్యులు సమయానికి హాజరు కావడం నిర్ధారించుకోవాలని, వివిధ విభాగాలలో ఉన్న ఖాళీలను అవుట్‌సోర్సింగ్ విధానంలో త్వరితగతిన భర్తీ చేయాలని తెలిపారు. ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో డయాగ్నస్టిక్ హబ్ ద్వారా ఆరోగ్య పరీక్ష ఫలితాల అందజేతలో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ఈ స్థాయిని మరింత మెరుగుపర్చేందుకు గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి అవసరమైన పరికరాల జాబితాను అంచనాలతో సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈఎన్‌టి విభాగానికి సంబంధించి అవసరమైన పరికరాలు సమకూర్చి, ఓపీ సేవలు ఆలస్యం లేకుండా రోగులకు అందించాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకంపై ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్డులకు సంబంధించిన వైద్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు తీసుకోకుండా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితంగా జరగాలని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోరెన్సిక్ విభాగంలో వైద్యుల కొరత ఉన్నందున అవసరానికి అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.ఆరోగ్యశ్రీ పథకం కింద వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోగికి ఉచితంగా మరియు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కలెక్టర్ అందజేసిన 20 ఏసీలు, 23 ఫ్రిజ్‌లను రోగుల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించుకోవాలని, రోగులు, వారి బంధువులు ఎవరూ నిల్చోకుండా అందరూ కూర్చునే విధంగా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి నుంచి వచ్చే బయోడిగ్రేడబుల్ చెత్త నిబంధనల ప్రకారం డిస్పోస్ చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ప్రతి నెల ఎన్ని ఆపరేషన్స్ చేస్తున్నారో రికార్డు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07 (లోకల్ గైడ్ న్యూస్):ఆలయాన్ని సందర్శించి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఆలయంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఎంపీకి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన ఎంపీ.కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖ అధికారుల సమన్వయంతో నిధులు తీసుకొచ్చాం.ఆలయ అభివృద్ధికి ఏమి చేయకుండానే ప్రతిపక్షాలు మేము తెచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు.ఆలయ పరిసరాల సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.వరంగల్ ఈస్ట్ పరిధిలోని 14 ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించాం.యునెస్కో గుర్తింపు లక్ష్యంగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా చారిత్రక ప్రాధాన్యం గల వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14.44 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ముందుగా స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ,ఆలయ అభివృద్ధికి కేంద్ర నిధులు సాధించడం ఆనందదాయకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పలుమార్లు కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ ప్రతిపాదనలు సమర్పించిన ఫలితంగానే ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ఇతర పార్టీలు కృషి చేయకుండా తామే చేశామంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వానికి గతంలో పంపిన ప్రతిపాదనల వివరాలను స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర మంత్రితో పాటు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు.మొదట రూ.10 కోట్ల నిధులు కోరగా, ప్రభుత్వం చివరకు రూ.14 కోట్లకు పైగా మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నిధులను పూర్తిగా ఆలయాల అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియను త్వరలో ప్రారంభించి, వివిధ భాగాల అభివృద్ధికి తుది నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు.ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర మంత్రులు, పురావస్తు విభాగం డైరెక్టర్ జనరల్‌కు లేఖలు రాస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ఆలయ పరిసరాలను ల్యాండ్‌స్కేపింగ్ ద్వారా మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర వనరుల నుంచి తొలుత రూ.4 కోట్ల ప్రతిపాదన వచ్చినప్పటికీ, అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా నిధులు సాధించినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరిన్ని నిధులను కూడా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి యునెస్కో గుర్తింపు సాధించాలంటే వారసత్వ సంపదను పరిరక్షిస్తూ అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వరంగల్ ఈస్ట్ పరిధిలో ఉన్న సుమారు 14 ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.పార్కులు, ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా వరంగల్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ పనులు త్వరితగతిన పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తూ వరంగల్ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవలి మరణించిన డిసిఓ నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారుల ఆర్థిక సహాయం.




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7( లోకల్ గైడ్) జిల్లాలో డిసిఓ గా పని చేస్తూ, రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. కలెక్టర్ ఛాంబర్ లో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా చెక్కులు, జిల్లా అధికారుల సంఘం తరుపున నగదు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చెక్కులను అందించినవారిలో సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టీఓ సరోజ, డిపిఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, మోహన్ సింగ్, శ్రీనివాస్, డిసిఎస్ఓ రాజేందర్, డిఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారుల ఉన్నారు.





## మాజీ మంత్రి హరీష్ రావు ప్రజల పక్షాన పోరాడితే అక్రమ అరెస్టులా!



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 07:ప్రజాస్వామ్య పాలనలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నాయకులు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని అరెస్టు చేయడాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు.చిన్నకోడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజాకంటక ప్రభుత్వంగా మార్చాడని ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడుతూ యదేచ్ఛగా ప్రజల ఆస్తులను అమ్ముతున్నాడని మండిపడ్డారు.ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న హరీష్ రావు పైన అక్రమ కేసులు బనాయిస్తూ నిర్బంధించి గొంతు నొక్కాలని చూస్తున్నారని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న హరీష్ రావునినిర్బంధాలు కేసులు నిలువరించలేవని అన్నారు.తెలంగాణ ప్రజలకు రైతులకు అనుకూలంగా నూతనంగా మార్కెట్లు ఏర్పాట్లు చేయాల్సి ఉండగా రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించకుండా మార్కెట్ భూములను చెరువుకుంటలా సికం భూములను కబ్జాలు చేస్తూ అమ్ముకోవడం అత్యంత దారుణమని ఇలాంటి భూ బకాసుర ప్రభుత్వాన్ని చరిత్రలో చూడలేదని ఇక చూడబోమని అది రేవంత్ రెడ్డి ప్రభుత్వమే మొదటిది చివరిదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ములకల కనకరాజు, కీసరి పాపయ్య, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, కాల్వ ఏల్లయ్య, పంపరి కనకయ్య, రాజశేఖర్ రెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో నూతన భవనం మెడికల్ విద్యార్థుల వసతిగృహాలను ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజా నరసింహా చేతులు మీదుక ప్రారంభించారు

బిజూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ పాల్గొన్నారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఎర్రగడ్డ డివిజన్‌లోని ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో నూతన భవనం మరియు మెడికల్ విద్యార్థుల వసతిగృహాలను ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజా నరసింహ తో కలిసి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ ప్రారంభించారు. .ఆసుపత్రి సూపరింటెంట్ అనిత రావి రాల వారి సిబ్బందితో కలిసి మంత్రి కి ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారుఅనంతరం నూతన భవనంలోని భోజనశాల, వసతి గృహంలోని గదులు, ఎమర్జెన్సీ మరియు ఆబ్జర్వేషన్ వార్డులను పరిశీలించారు.అలాగే మెడికల్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. హాస్పిటల్‌లో లేని వైద్య పరికరాల గురించి కూడా విచారించారు.డ్రగ్స్ మద్యానికి బానిసలైన రోగుల సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.శానిటేషన్,సర్వీస్ కేర్ మరియు పేషెంట్ కేర్‌కు సంబంధించిన అంశాలు, అలాగే తమ జీతాల పెంపు గురించి స్థానిక ఎమ్మెల్యే కి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.ఈ నూతన సౌకర్యాలు రోగులకు, మెడికల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయనిఎమ్మెల్యే,పేర్కొన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటాచారి డాక్టర్ క్రిస్టియనో డిఎంఓ నరేందర్ డి హెచ్ రవీందర్ నాయక్ ఐ ఎం హెచ్ మెడికల్ విద్యార్థులు. టి జూడ విక్రమ్ చంద్రకాంత్ రెడ్డిలు అనిత రావిరాల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణం,ఎస్సీ రుణాల అమలులో వేగం పెంచాలని ఆదేశం



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 07:సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయ్ భార్గవ్, గృహ నిర్మాణ శాఖ పీడీ పవన్ కుమార్ తదితరులు హాజరయ్యారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ రుణాల ప్రణాళికలో భాగంగా వచ్చిన



దరఖాస్తులను పరిశీలించి, మండలాల వారీగా కేటాయించిన యూనిట్లకు అర్హులైన లబ్ధిదారులను ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక చేసి, నిర్దిష్ట సమయంలో రుణాలు అందజేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. ముఖ్యంగా పాలు ఇచ్చే జంతువులు, సోలార్ యూనిట్ల వంటి అధిక సబ్సిడీ ఉన్న యూనిట్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని సూచించారు. మండల స్థాయి కమిటీ ఆమోదం అనంతరం జిల్లా స్థాయి కమిటీ ద్వారా తుది నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.ఎస్బీఎం గ్రామీణ్ పథకంలో భాగంగా గృహ నిర్మాణాలకు అనుబంధంగా సెట్రింగ్, ఇటుకల తయారీ యూనిట్లకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.ఐఎచ్ఎచ్ పథకం కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.12,000 అందజేస్తోందని, ఇప్పటివరకు 519 యూనిట్లు మాత్రమే గ్రౌండింగ్ చేయబడినందున మిగతా యూనిట్లను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల శాతం పెంచి, ప్రతిరోజూ ఒక గ్రామంలో పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఎంపీడీఓలను సూచించారు.సెన్సస్2026 గృహ గణనకు సంబంధించిన బ్లాక్ క్రియేషన్ ప్రక్రియను ఏప్రిల్ 13లోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.మండలాల్లో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలకు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై మాట్లాడుతూ, జిల్లా గ్రౌండింగ్‌లో ముందంజలో ఉందని పేర్కొని,

# ఆనందోత్సాహాల మధ్య 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం




మిడ్జిల్ ఏప్రిల్ 7(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం ఎంవిఎస్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విద్యార్థుల సందడి నడుమ ఆకట్టుకునే విధంగా జరిగింది.కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విద్యాభ్యాసంలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు ప్రదర్శించి అందరినీ అలరించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకానికి కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇంపీరియల్ జోసెఫ్, డైరెక్టర్ శీనా, మినీ ప్రిన్సిపాల్ డిసన్,టీచర్స్ సినీస్ లింగం, రవి,సజేష్,హేమలత భవాని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, 9వ మరియు 10వ తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో 10వ తరగతి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు 16 మందికి రూ.1.63 లక్షల జరిమానా



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 07: సిద్ధిపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సీఐ కె. ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఇటీవల నిర్వహించిన వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందిని గుర్తించి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు.పరీక్షల్లో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిని ఏప్రిల్ 07న స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు గారి కోర్టులో హాజరుపరచగా, విచారణ అనంతరం 16 మందికి కలిపి రూ.1,63,000/- జరిమానా విధించారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఒకరికి రూ.5,000/- జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తాము మాత్రమే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదం కలుగుతుందని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కోర్టు ద్వారా రూ.10,000 వరకు జరిమానాలు విధించబడుతున్నాయని, ఇది ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, నడిపితే రూ.5,000 జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత కోసం ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

# ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న బక్కి వెంకటయ్య



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 07: అక్బరుపేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వెంకటయ్య గారికి ఆశీర్వాదాలు అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. గౌడ సంఘం సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్న వెంకటయ్య గారు భక్తులకు భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండల కుమార్, రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మిడ్జిల్ నాయకులకు జిల్లా కాంగ్రెస్‌లో కీలక పదవులు

పీసీసీ అధ్యక్షుడు, మంత్రుల సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకారం మండలానికి లభించిన గుర్తింపుపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం



మిడ్జిల్ ఏప్రిల్ 7(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు జిల్లా స్థాయిలో కీలక పదవులు లభించడంతో మండలంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారం, ప్రోత్సాహంతోనే మండలానికి ఈ పదవులు లభించాయని స్థానిక నాయకులు పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులుగా మిడ్జిల్ మండలం వేముల గ్రామానికి చెందిన కక్కునూరి భాస్కర్ రెడ్డి, మిడ్జిల్ గ్రామానికి చెందిన మేడిపల్లి నరేందర్ రెడ్డిని నియమించారు. అలాగే జిల్లా కార్యదర్శులుగా మున్ననూరు గ్రామానికి చెందిన జంగయ్య, భైరంపల్లి గ్రామానికి చెందిన రమేష్‌లను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ సమక్షంలో నూతనంగా నియమితులైన నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించి, వారికి నియామక పత్రాలను ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.మిడ్జిల్ మండలానికి చెందిన నాయకులకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే మండలానికి ఈ గుర్తింపు దక్కిందని, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఈ నియామకాలు ఎంతో ఉపయోగపడతాయని నాయకులు పేర్కొన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, సర్పంచ్‌లు ఎడ్ల శంకర్, శ్రీశైలం, నాయకులు వెంకటయ్య, గౌస్, మల్లికార్జున్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, ఆదాం, జహంగీర్, రాజేష్, పసుల శివతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి -హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు



హుస్నాబాద్ ,ఏప్రిల్ 7, లోకల్ గైడ్ :ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని హుస్నాబాద్ లో ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం అలర్ట్ టుడే ఎలైవ్ టుమారో, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు బారిన పడ కుండా ఉంటారన్నారు. అందరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, ఇతర జిల్లాల కంటే సిద్దిపేట జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్ లు ఎక్కువ ఉన్నాయన్నారు. పొద్దున వెళ్లి పని చేసుకొని వచ్చేవారిలో పేదవాళ్లు కూడా ఉంటారని, వారు మద్యం సేవించి ఫైన్ కట్టవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అతివేగం ప్రమాదకరమని, ఇతరులకు వాహనాలు ఇవ్వడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, డివైడర్ క్రాస్ చేయకుండా మధ్యలో నుండి తిప్పుకోవడం ఇటువంటి తప్పులు చేయవద్దన్నారు. ప్రతి ఒక్క వాహనానికి ఇన్సూరెన్స్ కట్టాలని ఆయన వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వాహనదారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, దూదియ నాయక్, సంపత్ ఉన్నారు.

# అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణి

ఏప్రిల్, మే, జూన్ 3 నెలల రేషన్ సరఫరా – ఈ నెల 30 వరకు పంపిణి

ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ

చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి

రేషన్ షాపుల బియ్యం తూకాల పరిశీలన

జిల్లాలో 335 రేషన్ దుకాణాలు

పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు

పౌరసరఫరాల దాడుల్లో నమోదైన కేసుల వివరాలు

వనపర్తి పట్టణాల్లో హోటళ్లపై దాడులు

ఈ కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన ఎల్పీజీ సిలిండర్ల సంఖ్య

వనపర్తి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్






వనపర్తి జిల్లా( లోకల్ గైడ్) ఏప్రిల్ 07వనపర్తి జిల్లాలో చౌక దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ తెలిపారు.నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబు దారీతనం.క్షేత్రస్థాయిలో కనపడుతుందని,పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఎలాంటి వదంతులు అసత్య ప్రచారాలు నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే లబ్ధిదారులకు అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ తెలిపారు.వనపర్తి జిల్లాలో రేషన్ బియ్యం సరఫరా ప్రస్తుతం ప్రభుత్వ ఆహార భద్రతా కార్డుల ఆధారంగా ప్రతి నెలా రేషన్ బియ్యం అందజేస్తున్నారు.వనపర్తి జిల్లాలో సుమారు 1లక్ష 87 వేల 262మంది ఫుడ్ సెక్యూరిటీ (రేషన్) కార్డులు ఉన్నాయి.దీని ద్వారా సుమారు 6,16,963 లక్షల మంది కుటుంబ లబ్ధిదారులకు ప్రతి నెలా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు.జిల్లాలో 335 రేషన్ దుకాణాలు ఉన్నాయి; ఇవి 268 గ్రామపంచాయతీలు, ఐదు పురపాలికల పరిధిలో ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 10 వేల 672.809.(ఎమ్టీ ) మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించి , జిల్లా పౌర సరఫరా విభాగం దృష్టిలో ప్రతి నెల 115 లోపు కోటా పూర్తి చేయడం లక్ష్యంగా ఉంది. రేషన్ బియ్యాన్ని ఈ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నారు.ఇటీవలి మార్పులు, సమస్యలు. యాంటీ కేవైసీ (ఈ కెవైసి ) తప్పనిసరి చేయడంతో కార్డుదారులు ఆధార్ లింక్ చేసుకోవాలి,ఇలా చేయని వారికి రేషన్ బియ్యం నిలిపివేస్తారన్నారు.కొన్ని చోట్ల రేషన్ బియ్యం అక్రమంగా సేకరించి పందుల కు దాణాగా లేదా ప్రైవేటు వ్యాపారంగా మార్చడం, ఇతర రాష్ట్రాలకు రవాణా చేయడం వంటి కేసులు బయటపడ్డాయి. కొత్త కార్డులు మంజూరైన వారికి జూన్ 2025 నుంచి బియ్యం సరఫరా అమలులోకి వచ్చింది.మీరు రేషన్ కార్డు హోల్డర్ అయితే ఆధార్ లింక్ చేయడం, ఈ కెవైసి పూర్తి చేయడం తప్పని సరి అన్నారు. రేషన్ బియ్యం రాకపోతే లేదా దుకాణం దూరంగా ఉంటే స్థానిక మండలాధికారి, జిల్లా పౌర సరఫరా అధికారి ని సంప్రదించాలన్నారు .రేషన్ షాపుల ద్వారా నెలాఖరు ఏప్రిల్ 30 వరకూ పొడిగించిన టైమ్ స్లాట్ రోజువారీ సరఫరా సమయం (షాపులో) రేషన్ దుకాణాలు సాధారణంగా ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకూ, సాయంత్రం 4:00 నుంచి రాత్రి 8:00 గంటల వరకూ తెరిచి ఉంచి డీలర్లు బియ్యం పంపిణీ చేస్తున్నారు. ప్రజలు అందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఈనెల ఆఖరు వరకు ప్రజలు అందరూ తప్పనిసరిగా రేషన్ బియ్యాన్ని తీసుకోవాలని వనపర్తి జిల్లా పౌరసరహార శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ అన్నారు .ప్రస్తుతం ఈ నెల తగు ఏర్పాట్లు చేసినామని దీనిలో భాగంగా ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, అందువల్ల ఏప్రిల్ నెల (30 రోజులు ) పంపిణీ ఉంటుందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు....ఈ సందర్భంగా పౌరసరఫల అధికారి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ....

ఎల్పీజీ సిలిండర్లు వనపర్తి జిల్లా కేంద్రం లో వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఘన్‌పూర్, పట్టణాల్లో "భారత్‌గ్యాస్", "ఇండేన్", "హెచ్‌పీ" గ్యాస్ 11 ఏజెన్సీలు ఉన్నాయి.వనపర్తి జిల్లా మొత్తం గ్యాస్ కనెక్షన్లు 1,55,232 పై గా నమోదు అయ్యాయి (ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద కేటాయింపులతో సహా).వనపర్తి పట్టణం లో హోటల్లు, రెస్టారెంట్లు వంటగా ఉపయోగించుకోవాలనే డొమెస్టిక్ (ఇంటి అవసరాల కోసం) ఎల్పీజీ సిలిండర్లు వాణిజ్య ప్రయోజనాలకు అక్రమంగా వాడటంపై సివిల్ సప్లైస్, రెవెన్యూ, పోలీస్ అధికారులు మెరుపు దాడులు (రౌండప్స్) నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో వంటగ్యాస్ సిలిండర్ కొరత కొనసాగుతున్న నేపథ్యంలో ఇంటి అవసరాలకు ఉద్దేశించిన గ్యాస్‌ను హోటల్స్, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బ్లాక్‌లో వాడటంపై తీవ్రంగా దాడులు కొనసాగుతున్నాయి.

### వనపర్తి పట్టణం లో ఎలాంటి దాడులు....

సివిల్ సప్లైస్ శాఖ, రెవెన్యూ, పోలీస్ బృందాలు కలసి హోటల్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీల్లో ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగాన్ని తనిఖీ చేస్తున్నారు.అక్రమంగా ఉపయోగిస్తున్న డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకుంటూ, వ్యాపారస్థులకు ఫైన్ విధించి లేదా కేసులు నమోదు చేసే చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా ఇరాన్ఇజ్రాయిల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్పీజీ సిలిండర్ల సరఫరాలో ఒత్తిడి ఏర్పడింది; ఇందుకు అనుగుణంగా తెలంగాణలో కొరత పెరిగింది.కొన్ని హోటల్స్, పెద్ద రెస్టారెంట్లు చౌకగా లభించే సబ్సిడీ గ్యాస్‌ను వాణిజ్య వంటలకు వాడడంతో సాధారణ గృహిణులకు సిలిండర్లు లభించడం కష్టమవుతుంది; దీంతో ప్రభుత్వం ఇటువంటి హోటల్స్ పై దాడులు చేస్తున్నారు .పౌర సరఫరాల శాఖ (సివిల్ సప్లైస్) దాడుల్లో నమోదయ్యే కేసులు సాధారణంగా ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగం, రేషన్ సరుకుల మోసం, సబ్సిడీ గ్యాస్ ప్రతి సిలిండర్ కి రూ.20,00050,000 వరకు జరిమానా విధించవచ్చు. పౌర సరఫరాల దాడుల్లో: వేర్వేరు హోటల్/సెంటర్లలో దాడులు; మొత్తం 6ఏ కేసులు నమోదు




చేశారు. 83 గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లు స్వాధీనం. 43 మంది పై కేసులు నమోదు. 5 క్రిమినల్ కేసులు నమోదు చేశారని పౌర సరఫరా శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ తెలిపారు.....

